సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | శుక్రవారం 12 సెప్టెంబర్ 2025
సంపుటి: 16 | సంచిక: 256
పేజీలు: 08 | వెల: రూ.2:00
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

### బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు
# నిర్దిష్ట గడవు
### కేసులో ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం



న్యూఢిల్లీ,సెప్టెంబర్11(సాక్ష్యం): పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు– సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు– ప్రకటించింది. మిగతా 2 లో..

### యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం
**జాబ్ క్యాలెంటర్ ప్రకటించినా నియామకాలు నిల్ మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు**

హైదరాబాద్,సెప్టెంబర్11(సాక్ష్యం): కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా 2 లో

### గొర్రెల స్కామ్ కేసులో ఈడీ దూకుడు
**విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు**

హైదరాబాద్,సెప్టెంబర్11(సాక్ష్యం): గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు 2 లో

### గ్రూప్-1 అవకతవకలపై నిగ్గుతేల్చాలి
**రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్,సెప్టెంబర్11(సాక్ష్యం): గ్రూప్–1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు 2 లో

### బిసి రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు
**బిల్లు ఇంకా గవర్నర్ వద్దే పెండింగ్ వివరణ ఇచ్చిన రాజ్‌భవన్ అధికారులు**

హైదరాబాద్,సెప్టెంబర్11(సాక్ష్యం): తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వార్త అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం 2 లో

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

- కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
- పర్యాటక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్
- రైల్వే అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్



హైదరాబాద్,సెప్టెంబర్11(సాక్ష్యం): పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు– భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు– ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు– కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో మిగతా 2 లో..

### ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్
**పదిమంది మావోల మృతి**



ఖమ్మం,సెప్టెంబర్11(సాక్ష్యం): ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు– చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ– సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర మిగతా 2 లో..




# కుండపోత

- హైదరాబాద్ నగరంలో కుంభవృష్టి
- వర్షంతో పలు ప్రాంతాలు జలమయం
- విజయవాడ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్
- మెదక్ పట్టణంలో మరోమారు వర్ష భీభత్సం
- భారీ వర్షంతో నీట మునిగిన మెదక్ పట్టణం
- ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా జోరువానలు
- అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్
- సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్11(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలో మరోసారి వర్షం దంచికొట్టింది. గురువారం నగరంలోని పలు చోట్ల కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు– ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్ పల్లి, సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్ ప్యాట్నీ , తార్నాక, ఎల్బీనగర్, పాతబస్తీ ప్రాంతాల్లో వర్షం పడింది. ఉదయం నుంచీ ఉక్కపోత వాతావరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నగరవాసులకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించింది. నగరంలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరి మిగతా 3 లో..

VISIT
12-13-14 Sept 2025
Venue: Hitex Exhibition Center Hyderabad
Free Entry: 10.30-6.30PM

9th Year
Industrial & Engineering Expo
indexpo™
www.indexpo.co.in






Business Opportunity for Every Visitor
Dealers, Distributors and Manufacturers
Scan to View Exhibitors Details
B2B Market Place
Visitor Registration
Scan with Google
Jeedimetla Industries Association
CIA Cherlapally Industries Association Hyderabad, Medchal District, Telangana
: Organiser :
IndoreInfoline
www.indexpo.co.in

Meet Here Important Confirm Participants

| Name of Party | City | Name of Party | City | Name of Party | City |
|---|---|---|---|---|---|
| 3 Idea Technology LLP | Mumbai | Hydro Mechanic Transmission | Hyderabad | SR Advantech Systems Pvt. Ltd. | Hyderabad |
| ACME Safety Wears Limited | Kolkata | IDBI Bank Ltd. | Hyderabad | Sreeven CNC Technologies Pvt. Ltd. | Hyderabad |
| Aluminium centre Pvt Ltd. | Secunderabad | Indigo Pre Engineered Building | Sangareddy | Sri Bhavani Metals Private Limited | Hyderabad |
| Alupak Alluminium Pvt. Ltd. | Secunderabad | Kameshwara Technologies | Hyderabad | Sri Raj Industries (Anu Fastners) | Hyderabad |
| Amira International | New Delhi | KehanSri Technologies / Tata Power | Hyderabad | Sri Sai Beltings | Hyderabad |
| Anabham Industrial Belts | Hyderabad | Kishore Infratech (P) Ltd | Hyderabad | Srujana Industries LLP | Hyderabad |
| Anhad Spares & Tools Pvt. Ltd. | Mohali | K-Tech CNC Industries | Hyderabad | Stanjo LED Corporation | Hyderabad |
| Annapurna Interiors | Hyderabad | Laxmi Engineers | Hyderabad | Super Power Tools (BOSCH) | Vijayawada |
| AOF Filtration Systems Pvt. Ltd. | Hyderabad | Magic Pack Automations Pvt. Ltd. | Hyderabad | Superb Tools | Ahmednagar |
| Bakgiyam Engineering Pvt. Ltd. | Coimbatore | Mark Sealing Technologies | Secunderabad | Supernova Engineers Ltd. | Hyderabad |
| Bhagyalaxmi Industries | Hyderabad | Mitsuba systems India LLP | Mumbai | SV Enterprises | Secunderabad |
| Bice Enterprises | Bangalore | Multispan Control instruments | Ahmedabad | Tantragna Engineering LLP | Bangalore |
| Brux India | Sonipat | N E Fabricators | Jodhpur | Techwise Projects Pvt. Ltd. | Hyderabad |
| Bureau Of Indian Standards | Hyderabad | Namika Corporation | Vasai-Virar | The Mithra Agencies | Hyderabad |
| Cohere Tech India Pvt. Ltd. | Hyderabad | Om International | Secunderabad | Tirupati Aqua Tech | Secunderabad |
| Compucare India Pvt. Ltd. | Vadodara | P Cad Cam Customization Pvt. Ltd. | Hyderabad | Tirupati Polymers | Secunderabad |
| Consolidated Swift Industries Ltd. | Navi Mumbai | Parmeshwar Metal | Rajkot | Triangle Technologies Pvt. Ltd. | Navi Mumbai |
| Dhananjai Equipments Pvt. Ltd. | Hyderabad | Pragathi Agrotech Industry | Hyderabad | Trident Refrigeration Pvt. Ltd. | Hyderabad |
| DSP Enterprises | Hyderabad | Prima Equipment | Vadodara | Varun Engineers | hyderabad |
| EBIZ Technix.com Pvt. Ltd. | Secunderabad | Rabban Control Solution Pvt Ltd. | Bangalore | Varun FPI Aero System | Hyderabad |
| Ergen Plastic Industries | Jodhpur | Rajasthan Alloys Steels | Hyderabad | Vinayak Automation Products | Secunderabad |
| Excel Electromagnetic | Udaipur | Relyon Softech Ltd. | Navi Mumbai | Vishal Hydraulics | Gurgaon |
| Extreme Packaging Machine | Indore | Roof Sense | Chennai | VSA Power Transmission | Hyderabad |
| Frugalhacks Pvt. Ltd | Hyderabad | Sabitha Engineering Corporation | Secunderabad | VVE Transformers Pvt. Ltd. | Hyderabad |
| G B Air Solutions | Hyderabad | Saini Wire and Cables Pvt. Ltd. | Hyderabad | Wol 3D India Ltd. | Mumbai |
| Gayatri Technologies | Hyderabad | Saraswathi Associates | Hyderabad | Yantrang CNC Automation | Rajkot |
| Holmarc Opto-Mechtronics Ltd | Kochi | Sedan Engineering Enterprises | Hyderabad | | |

Solar

Electricals

Hand Tools

Machine Tools

Process

Valves

Safety Equipments

Rubber Products

Robotics


# సంపాదకీయం

## ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుటుంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్‌ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరపున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నాని వంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్యపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్‌ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్‌ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచీచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు నిలదీయగలిగితనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

## బిసి రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు

మొదటిపేజీ తరువాయి..

తీసుకోలేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు. అయితే.. గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు–, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటు–న్నట్లు– వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..



కమిటీ– సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. సంఘటన స్థలి నుంచి మృతదేహాలతోపాటు– పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబాద్ ఈ30, ఎస్‌టీ–ఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారు.

## నేడు రాధాకృష్ణన్ ప్రమాణం

### రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు
### హాజరుకానున్న మోడీ, తదితరులు
### మహా గవర్నర్‌గా రాజీనామా..
### గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు
### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ,సెప్టెంబర్11(సాక్షం): ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్



15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు– రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు– పోలయ్యాయి. ఇక బీఆర్‌ఎస్, బీజేడీ, ఎస్‌ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేసారు.
మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సి.పి.రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈమేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే తాను రాజీపడని జాతీయవాదినని నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్ చెప్పారు. బుధవారం ముంబయిలోని రాజ్‌భవన్‌లో సత్కారం అందుకున్నారు. గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను దిల్లీకి తీసుకువెళ్తున్నానని ఆయన చెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే దేశంలో అణచివేతపై అంబేడ్కర్ పోరు సాగించారు. అలాంటి దార్శనికుల వల్లనే ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనుగడ సాగిస్తోంది. ఇదిలావుంటే ఇండియా కూటమి తరఫున పోటీచేసి ఓడిపోయిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను కలిసి అభినందించారు.

## గొర్రెల స్కామ్ కేసులో ఈడీ దూకుడు

మొదటిపేజీ తరువాయి..

నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ. 2కోట్లు– మేర మోసం చేసినట్టు– ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు– ఈడీ దర్యాప్తులో వెల్లడైంది.



గొర్రెల స్కాంలో మోసపోయా రంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు– గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు– తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు– ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు– రికార్డులు తయారుచేశారని.. కోట్లు– కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు– చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు– ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కానీ వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు– పేర్కొన్నారు. నకిలీ విక్రేతలు, ఫేక్ బిల్లులను మళ్లీ మళ్లీ పేర్కొంటూ డబ్బులు దోచుకున్నట్టు– ఆధారాలు గుర్తించారు. ఈడీ సోదాల్లో ప్రభుత్వ అధికారులకు, ఇతరులకు కిక్‌బ్యాక్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు–, నకిలీ చెక్ బుక్‌లు, పాస్‌బుక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

## యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

మొదటిపేజీ తరువాయి..

అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్–1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్–1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు– బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు– దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ–లను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు– ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు– లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు.

## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గుతేల్చాలి

మొదటిపేజీ తరువాయి..

ఆదేశించినట్లు– పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని



ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ– పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకల కు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు– గ్రూప్–1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నానంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

మొదటిపేజీ తరువాయి..

రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీ–ని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు–, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త చెన్నై, హైదరాబాద్–బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు– చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు



ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు– ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ– నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు– అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు– చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ– నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు– చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు– చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్‌తో పాటు– రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్–చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ– ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు.
వికారాబాద్– కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.
దీంతో పాటు– గద్వాల–డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కాజీపేట జంక్షన్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు– వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ– అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆదిలాబాద్ టౌన్ బ్రాంచ్
టీచర్స్ కాలనీ, దాస్నాపూర్ ఆదిలాబాద్ - 504002

వాహనాల ఇ-వేలం అమ్మకానికి బహిరంగ ప్రకటన
ఇఎండి మరియు డాక్యుమెంట్స్ సమర్పణ చివరి తేదీ & సమయం 20.09.2025 సాయంత్రం 5.00 గంటలకు
ఈ-వేలం అమ్మకానికి నోటీసు

మా రుణగ్రహీత యొక్క క్రింద పేర్కొన్న వాహనం యొక్క ఇ-వేలం కోసం 22.09.2025న "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా" స్థితిలో కోట్‌లు ఆహ్వానించబడ్డాయి. ఈ వాహనాలకు మా ఆదిలాబాద్ టౌన్ బ్రాంచ్ ద్వారా నిధులు అందించబడ్డాయి మరియు రుణగ్రహీతలు ఇఎంఐలు చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున, బ్యాంక్ వాహనాన్ని స్వాధీనం చేసుకుంది మరియు క్రింద ఇవ్వబడిన తేదీన ఆన్‌లైన్‌లో వేలం వేయబడుతోంది.

| క్ర. సం. | అకౌంట్ నం. & పేరు | వాహనం వివరాలు | రిజర్వ్ ధర & ఇఎండి | వేలం సమయం | కాంటాక్ట్ నం. |
|---|---|---|---|---|---|
| 1) | M/s AVR ట్రావెల్స్ (ప్రొప్రైటర్ చవాన్ రాజేశ్వర్) 42280981238 42359624430 | టయోటా ఇన్నోవా క్రిస్టా (GX,MT)(7S) BSVI-PH2 2023 TS 01 UC 7660 KM: 67807 | రూ.16,50,000/- ఇఎండి -1,65,000/- | ఉ॥ 10.30 గం॥లు ఉ॥ 11.00 గం॥లు | సూర్య అసోసియేట్స్ (శ్రీ శ్యాం) 8886068456 |
| 2) | M/s AVR ట్రావెల్స్ (ప్రొప్రైటర్ చవాన్ రాజేశ్వర్) 42280981238 42359624430 | టయోటా ఇన్నోవా క్రిస్టా (GX,MT)(7S) BSVI-PH2 2023 TS 01 UC 8808 KM: 59784 | రూ.18,00,000/- ఇఎండి-1,80,000/- | ఉ॥ 10.30 గం॥లు ఉ॥ 11.00 గం॥లు | ASA అసోసియేట్స్ 9052252234 |

**గమనిక:** రిజర్వ్ ధర చట్టబద్ధమైన బకాయిలు లేదా విజయవంతమైన బిడ్డర్ భరించాల్సిన ఏవైనా ఇతర జరిమానాలు/ఛార్జీలను మినహాయించింది.
ఇ-వేలం నిబంధనలు మరియు షరతులు: (1) ఇ-వేలం **22.09.2025న "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా"** ప్రాతిపదికన జరుగుతుంది మరియు "ఆన్‌లైన్"లో నిర్వహించబడుతుంది. వేలం బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ M/s.C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా, https://www.bankeauctions.com వెబ్ పోర్టల్‌లో నిర్వహించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారమ్ (అనుబంధం-II, అనుబంధం-III), ప్రకటన, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నిబంధనలు మరియు షరతులు కలిగిన ఇ-వేలం టెండర్ డాక్యుమెంట్ https://www.bankeauction.com లో అందుబాటులో ఉంది. (2) అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు, చరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. అయితే, ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్‌ను సమర్పించే ముందు వేలంలో ఉంచిన చరాస్తుల ఎన్‌కంబ్రెన్స్, టైటిల్ మరియు చరాస్తులను ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/ గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేసుకోవాలి. ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఏదైనా నిబద్ధతను లేదా ఏదైనా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు ఏర్పరుస్తుందని భావించబడదు. అధీకృత అధికారి / సెక్యూర్డ్ క్రెడిటర్ ఏ మూడవ పక్ష క్లెయిమ్‌లు / హక్కులు / బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు, (3) రిజర్వ్ ధరలో 10% ఇఎండిని **బ్రాంచ్ మేనేజర్ ఆదిలాబాద్ టౌన్ BR** పేరుతో **20.09.2025 సాయంత్రం 5 గంటలలోపు** డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) ద్వారా చెల్లించాలి. విజయవంతమైన బిడ్డర్ అదే రోజు వేలం తర్వాత మిగిలిన మొత్తాన్ని పైన పేర్కొన్న ఖాతాకు చెల్లించాలి, లేకుంటే ఇప్పటికే చెల్లించిన ఇఎండి మొత్తాన్ని జప్తు చేస్తారు మరియు బ్యాంకు చరాస్తులను తిరిగి వేలం వేయడానికి స్వేచ్ఛగా ఉంటుంది. (4) అమ్మకం బ్యాంకు సూచించిన నియమాలు / షరతులకు లోబడి ఉంటుంది మరియు ఎటువంటి కారణాలు చెప్పకుండా ఏవైనా / అన్ని ఆఫర్‌లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు బ్యాంకుకు ఉంది. (5) విజయవంతమైన బిడ్డర్‌కు సకాలంలో కార్ల కోసం మొత్తం బిడ్ మొత్తాన్ని చెల్లించిన తర్వాత ఆర్‌టిఏలో కొత్త ఆర్‌సి కోసం దరఖాస్తు చేసుకోవడం ద్వారా ఆర్‌సి అందించబడుతుంది. అయితే అమ్మకపు ధృవీకరణ పత్రం వెంటనే అందించబడుతుంది. (6) 18.09.2025 నుండి 20.09.2025 వరకు సంబంధిత రికవరీ ఏజెన్సీ పార్కింగ్ యార్డులలో వాహనాలు ప్రదర్శించబడతాయి. (7) బిడ్ ఇంక్రిమెంట్ 5000/- ఉంటుంది (8) వేలం వ్యవధి అరగంట ఉంటుంది, ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, (9) (9) పాల్గొనే అభ్యర్థన అప్‌లోడ్ చేయడానికి/ KYC పత్రాలు / EMD చెల్లింపు రుజువు మొదలైన వాటిని సమర్పించడానికి / తేదీ మరియు సమయం: 20.09.2025 సాయంత్రం 5.00 గంటల లోపు.

తేది: 11.09.2025
ప్రదేశం: ఆదిలాబాద్
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ICICI Home Finance | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా
బ్రాంచ్ ఆఫీస్: డోర్ నెం. 23-8-156/A, 1వ అంతస్తు, ఆర్.ఆర్. ఎన్‌క్లేవ్, న్యూ బాలాజీ కాలనీ, ఎ.ఐ.ఆర్. బైపాస్ రోడ్, ఐసిఐసిఐ బ్యాంక్ పైన, తిరుపతి - 517502, బ్రాంచ్ ఆఫీస్: షాప్ నెం. 4, ఎ బ్లాక్, గుప్తా స్క్వేర్, 60 అడుగుల రోడ్డు కర్నూలు రోడ్, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్- 523002, బ్రాంచ్ ఆఫీస్: సుప్రియా టవర్స్, 1వ అంతస్తు, డి.నెం. 5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522002

[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | కె విప్లొవ్ (రుణగ్రహీత) కె ఎస్ వెంకటనరసింహులు (సహ రుణగ్రహీత) Lan No. LHTRU00001327442 | డి నం 15 2 123 మరియు 15 2 124 గోవిందరాజ స్వామి దక్షిణ మాడ స్ట్రీట్ తిరుపతి అర్బన్ చిత్తూరు జిల్లా T S No 1952 తిరుపతి-517501 | రూ. 50,75, 813.80/- సెప్టెంబర్ 05, 2025 | రూ. 2,57,40, 000/- / రూ. 25, 74,000/- | అక్టోబర్ 07, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 14, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 13, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 2. | నేలనాకుల వెంకటేశ్వర్లు (రుణగ్రహీత) యనమల వేదవతి (సహ-రుణగ్రహీత) Lan No. LHTRU00001299723 | డి నం 16 619/1 W నం 16 వేణుగోపాలపురం రెసిడెన్షియల్ ఏరియా రేణిగుంట తిరుపతి-517003 | రూ. 9,09, 985.00/- సెప్టెంబర్ 05, 2025 | రూ. 14,49, 261/- / రూ.1,44, 926/- | అక్టోబర్ 07, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 14, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 13, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | అనంతన్ మదనమోహన కుమార్ (రుణగ్రహీత) బి హేమలత (సహ-రుణగ్రహీత) Lan No. NHTRU00000833107 | డి నం 1 145 గొల్లపల్లి గ్రామ పంచాయితీ తిరుపతి రూరల్ మండలం చిత్తూరు జిల్లా తిరుపతి 517501 సర్వే నం. 34 3 తిరుపతి- 517501 | రూ. 6,36, 398.00/- సెప్టెంబర్ 05, 2025 | రూ. 15,57, 000/- / రూ.1,55, 700/- | అక్టోబర్ 07, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 14, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 13, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 4. | ఆరబోలు చిన్న వెంకటేశ్వర్లు (రుణగ్రహీత) ఆరబోలు కొండమ్మ (సహ-రుణగ్రహీత) Lan No. LHGTR00001466190 | ఎస్ నెం. 90 1 ఫ్లాట్ నం. 7 13 "ఉదయ్ భాస్కర్ రైస్ మిల్ బి సి కాలనీ, మద్దిపాడు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా- 523211 | రూ. 10,57, 773.26/- సెప్టెంబర్ 05, 2025 | రూ. 20,36, 700/- / రూ. 2,03, 670/- | అక్టోబర్ 07, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 14, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 13, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 5. | షేక్ మహ్మద్ కాసిం (రుణగ్రహీత) షేక్ గౌసియా (సహ-రుణగ్రహీత) Lan No. LHGTR00001405507 & LHGTR00001407246 | డి నం 22 5 31, పెద్ద మసీద్ కేంద్రం, సత్తెనపల్లి, యాక్సిస్ బ్యాంక్ సమీపంలో 188, గుంటూరు- 522403 | రూ. 16,30, 915.00/- సెప్టెంబర్ 05, 2025 | రూ. 60,24, 600/- / రూ. 6,02, 460/- | అక్టోబర్ 07, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 14, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 13, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు అక్టోబర్ 13, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో అక్టోబర్ 13, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ ఇ ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో అక్టోబర్ 13 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : సెప్టెంబర్ 12, 2025
ప్రదేశం : తిరుపతి, ప్రకాశం, గుంటూరు
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106



# కుండపోత

మొదటిపేజీ తరువాయి..

వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నారు.ఈ క్రమంలో.. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. హయత్‌నగర్ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో భారీగా వరద నీరు చేరడంతో.. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై వరద నీరు నిలవడంతో.. ఆటోనగర్, పెద్ద అంబర్ పేట్ వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.వనస్థలిపురంలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో.. ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎల్బీనగర్, నాగోల్, బీఎన్ రెడ్డి నగర్, కొత్తపేట, చైతన్యపురి, పంజాగుట్ట, అమీర్‌పేట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్‌లో కూడా కుండపోత వర్షం కురుస్తోంది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ వర్షం కురిసింది. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్ నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్ కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు– వాతావరణ కేంద్రం వెల్లడించింది. రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీ– పరిసర ప్రాంతాల్లో గంటన్నరపాటు– కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షానికి విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారిపై మోకాలి లోతు నీరు ప్రవహిస్తోంది. నగర శివారులోని హయత్‌నగర్ నుంచి సిటీ–వైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. యూకుత్‌పురాలో ఓ చిన్నారికి త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ఆరేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడింది. బాలిక వెనుక వస్తున్న ఓ మహిళ ఇది గమనించారు. వెంటనే అప్రమత్తమై చిన్నారిని బయటకు తీశారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. మరోవైపు మెదక్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా కేంద్రంలో మూడున్నరగంటల వ్యవధిలోనే 13 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాజపేటలో 9.2 సెం.మీ, పాతూర్‌లో 8 సెం.మీ మేర వర్షం కురిసింది. మెదక్ పట్టణంలోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మెదక్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీని వరద ముంచెత్తింది. వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. మెదక్–హైదరాబాద్ హైవేపై భారీగా వరద నీరు చేరడంతో అధికారులు జేసీబీతో డివైడర్లను తొలగించారు. మెదక్ పట్టణంలో గురువారం ఉదయం వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోమారు ఉదయం వాన దంచి కొట్టడంతో వాగులు ఉధృతంగా ప్రవహించాయి.ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు




అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. చెరువులకు గండ్లు పడడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. అనేక రూట్లలో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తమయింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. సబ్ స్టేషన్లు డ్యామేజీ అయ్యాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల కట్టలకు, కాల్వలకు గండ్లు పడ్డాయి. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన వర్షాలకు మంజీరా నది, హల్దీ, పుష్పాల, పసుపులేరు, గుండు, నక్క వాగులు ఉధృతంగా ప్రవహించాయి. వరద ప్రభావంతో ఆయా మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. మెదక్, సిద్దిపేట, రామాయంపేట, తూప్రాన్ పట్టణాల్లో అనేక కాలనీలు, సంగారెడ్డి జిల్లాలో లోతట్టు– ప్రాంతాలు జలమయమయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 99.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కొమురవెల్లి మండలంలో అత్యధికంగా 206.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పట్టణంలోని కోమటిచెరువు మత్తడి దూకింది. శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస నగర్, హైదరాబాద్ రోడ్డు, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎన్సాన్ పల్లి రోడ్డు ప్రాంతాల్లో మత్తడి కాలువ పొంగిపొర్లడంతో వరద ఇండ్లలోకి చేరింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వర్షం దంచికొట్టింది. గురువారం మధ్యాహ్నం నుంచి జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. నాన్ స్టాప్ గా కురిసిన వర్షానికి పలు చోట్ల రోడ్లు చెరువులను తలపించాయి. ఉమ్మడి వరంగల్ లోని హనుమకొండ, కాజీపేట, వరంగల్, హసన పర్తి ప్రాంతాల్లో వర్షం కురిసింది. జనగామ జిల్లాలోని రఘునాథపల్లి,లింగాలఘనపూర్, బచ్చన్నపేట, నర్మెట్ట మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పాలకుర్తి, దేవరుప్పల, కొడకండ్ల మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి కురిసిన వర్షానికి లోతట్టు– ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు– రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు.. చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు– కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

## హమాస్ నేతలు లక్ష్యంగా ఖతార్‌పై దాడులు

### దాడులను సమర్థించుకున్న నెతన్యాహు

టెల్ అవీవ్,సెప్టెంబర్11(సాక్ష్యం): హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ చేసిన దాడులను పలు దేశాలు ఖండించాయి. అయితే, ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికా లో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. గురువారం ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. దాడుల తర్వాత వాటికి కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా చెప్పింది. దీనిపై ఐక్యరాజ్యసమితిలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు మేము అదే చేశాం' అని నెతన్యాహు పేర్కొన్నారు. ఈసందర్భంగా అఫ్గానిస్థాన్‌లో అల్–ఖైదా ఉగ్రవాదులను వెంటాడి, అనంతరం పాకిస్థాన్‌లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా నేత ఒసామా బిన్‌లాడెన్‌ను అమెరికా బలగాలు చంపేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.



తమ చర్యలను ఖండిస్తున్న పలు దేశాలను నెతన్యాహు తప్పుబట్టారు. ఆత్మరక్షణ కోసం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకు తమను ప్రశంసించాల్సింది పోయి.. తప్పుబడుతున్నారంటూ అసహనం వ్యక్తంచేశారు. మరోవైపు.. ఖతార్ పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హమాస్ కు ఆ దేశం సురక్షితమైన స్వర్గధామంగా మారిందన్నారు. ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తోందన్నారు. ఖతార్‌తో సహా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలను ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాంటివారిని బహిష్కరించాలని, లేదంటే చట్టం ముందు నిలబెట్టాలన్నారు. అలా చేయకపోతే.. ఇజ్రాయెల్ చర్యలకు దిగుతుందన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ– అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. భారత్‌తో సహా పలు దేశాలు ఈ దాడులను ఖండించాయి.

## 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

### స్థానిక ప్రజల్లో సర్వత్రా ఆసక్తి
### ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ

న్యూఢిల్లీ,సెప్టెంబర్11(సాక్ష్యం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలసపాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు– కొండ ప్రాంతాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతాలలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొలుపుతోంది.కొండ ప్రాంతాలలో ఉండే కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కువే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు– రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డు తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు. తద్వారా కొండ ప్రాంతాలలోని భూములను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చనేది వారి ఆలోచన. మణిపూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆనాడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచించింది. మెయితీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమస్తమూ వారి అధీనమవుతాయని తమకు మనుగడే కష్టమవుతుందని కుకీలు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు కుకీజోలు పోరాటపథం పట్టారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా మెయితీ పక్షపాతం వహించారు. కుకీజోల అలజడిని నిర్లక్ష్యం చేశారు. పైగా వారిని నార్కో టెర్రరిస్టులు అని నిందించారు. దీంతో కుకీజోలు మే 3న ఒక బృహత్ నిరసన ప్రదర్శనకు ఉద్యుక్తులయ్యారు. మెయితీలు ప్రతిదాడులకు పూనుకున్నారు. హింస ప్రజ్వరిల్లింది. అది దావానలంలా రాష్ట్రమంతటా వ్యాపించింది. వందల మంది బలయ్యారు. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రెండేళ్లు దాటినా ఆ హింసాగ్నులు ఇంకా పూర్తిగా ఆరనేలేదు. మెయితీలు, కుకీజోలను దహించివేస్తున్న పరస్పర విద్వేషాగ్నులు మణిపురి సమాజాన్ని సైనికీకరణ చేశాయి. సంక్షోభానికి కారకుడైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చివరకు పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయిన తరువాత రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించాలో తేల్చుకోలేకపోయిన మోదీ సర్కార్ రాష్ట్రపతి పాలనను విధించింది. అయినా పరిస్థితులు యథాతథంగా కొనసాగుతున్నాయి. మెయితీలతో తమ సహజీవనం అసాధ్యమని, తమ ప్రాంతాలకు శాసన నిర్మాణ అధికారాలతో కేంద్ర పాలిత ప్రాంత హోదా నివ్వాలని కుకీజోలు డిమాండ్ చేస్తున్నారు. మెయితీలు, కుకీజోల మధ్య హింసాత్మక ఘర్షణలను నివారించేందుకు ఇరువర్గాల ప్రాంతాల మధ్య తటస్థ మండలాల నేర్పాటు– చేసి వాటిని కేంద్ర భద్రతా బలగాల కాపలాలో ఉంచారు. దీనివల్ల మణిపూర్‌లో ప్రజల, సరుకుల రవాణా నిర్నిరోధంగా సాగడం అసాధ్యమైపోయింది. మణిపూర్‌లో పరిస్థితులు మెరుగుపడాలంటే కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించాలి. ఇది జరగాలంటే బీజేపీతో సహా అన్ని రాజకీయ పక్షాలు విశాల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవల్సి ఉంది. ఇలా అతలాకుతలమైన ఈశాన్య భారత రాష్ట్రం శాతి సాధించాలి. ప్రధాని మోదీ పర్యటనతో మార్పు వస్తుందా అన్నది చూడాలి. అక్కడి ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తారన్నది కూడా ముఖ్యం. అన్నింటికి మించి ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాల్సి ఉంది.




यूनियन बैंक Union Bank of India

**బైపాస్ సంగారెడ్డి (24641)**
**ఇం.నం. 4-7-33, బైపాస్ రోడ్డు, సంగారెడ్డి**

**అమ్మకం గురించి రుణగ్రహీతకు తెలియజేస్తూ నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 6(2)/8 (6)**

To **తేది: 22-08-2025**

| | |
|---|---|
| రుణగ్రహీత(లు): 1. లేట్ శ్రీ కుంచల మాధవ తండ్రి కుంచల సుబ్బారావు ఇం.నం. 4-7-25/9/1, బాలాజీ నగర్, సంగారెడ్డి-502001 | సహ-రుణగ్రహీత(లు): 2. శ్రీ కుంచల రాజశేఖర్ తండ్రి కుంచల సుబ్బారావు ఇం.నం. 4-7-25/9/1, బాలాజీ నగర్, సంగారెడ్డి-502001 |

లేట్ శ్రీ కుంచల మాధవ ఆస్తికి ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టపరమైన వారసుడు(లు):

3.ఎ కుంచల గౌరి భర్త కుంచల మాధవ ఇం.నం. 4-7-25/9/1, బాలాజీనగర్, సంగారెడ్డి-502001

సర్/మేడమ్,

**విషయం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి లేట్ శ్రీ కుంచల మాధవ తండ్రి కుంచల సుబ్బా రావుకి చెందిన ఆస్తి యొక్క అమ్మకం.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **బైపాస్ సంగారెడ్డి బ్రాంచ్, హెచ్ నం. 4-7-33, బైపాస్ రోడ్, సంగారెడ్డి తెలంగాణ 502001** సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్దేశించిన సమయంలోపు మీరు బకాయిలను చెల్లించాలని కోరుతూ **06-01-2025**న డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది. నిర్దేశించిన వ్యవధిలోపు మీరు ఆ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(4)తో పాటు చదివిన రూల్ 6/8 కింద **21-03-2025**న సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అవసరం అయింది. ఇ-వేలం తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంకు చేసిన ఖర్చులతో పాటు చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13 (8)లో నిర్దేశించిన విధంగా మీ ఆస్తిని తిరిగి పొందవచ్చు.

**ఆస్తి షెడ్యూల్**

తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి పట్టణం & జిల్లాలోని కల్వకుంట వద్ద సర్వే నం. 203/5 (పాత) & 203/3 (కొత్త) ఓపెన్ ప్లాట్ నెం.51/పార్ట్/ఎ(65 చదరపు గజాలు) ప్లాట్ నెం.51/పార్ట్/బి(135 చదరపు గజాలు)లో 200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు భవనం యొక్క మొత్తం భాగం. సరిహద్దులు ఉత్తరం: 33 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.50 & 49, తూర్పు: ప్లాట్ నెం.52, పడమర: 33 అడుగుల వెడల్పు రోడ్డు.

ప్రదేశం: బైపాస్ సంగారెడ్డి
తేది: 22-08-2025
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



यूनियन बैंक Union Bank of India

**సిద్దిపేట్ మెయిన్ బ్రాంచ్**
**చిరునామా - 11-1-151, మెదక్ రోడ్, సిద్దిపేట్**

**అమ్మకం గురించి రుణగ్రహీతకు తెలియజేస్తూ నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 6(2)/8 (6)**

To **తేది: 02-06-2025**

| | |
|---|---|
| రుణగ్రహీత: పడకంటి అంజయ్య తండ్రి పడకంటి తిరుపతయ్య ఇం.నం. 6-1-63, పారిపల్లి కాలనీ సిద్దిపేట్-502103 | సహ-రుణగ్రహీత: NA |

సర్/మేడమ్,

**విషయం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి శ్రీ పడకంటి అంజయ్య తండ్రి పడకంటి తిరుపతయ్యకి చెందిన ఆస్తి యొక్క అమ్మకం.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట్ మెయిన్ బ్రాంచ్, 11-1-151, మెదక్ రోడ్, జిల్లా-సిద్దిపేట్, తెలంగాణ సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్దేశించిన సమయంలోపు మీరు బకాయిలను చెల్లించాలని కోరుతూ **12.05.2021**న డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది. నిర్దేశించిన వ్యవధిలోపు మీరు ఆ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(4)తో పాటు చదివిన రూల్ 6/8 కింద **28.01.2022**న సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అవసరం అయింది. ఇ-వేలం తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంకు చేసిన ఖర్చులతో పాటు చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13 (8)లో నిర్దేశించిన విధంగా మీ ఆస్తిని తిరిగి పొందవచ్చు.

**ఆస్తి షెడ్యూల్**

శ్రీ పడకంటి అంజయ్యకు చెందిన తెలంగాణ-502103, సిద్దిపేట జిల్లా, సిద్దిపేటలోని మమ్మాయమ్మ ఆలయం దగ్గర పారిపల్లి వీధిలో ఉన్న 6-1-63 (పాత) ఇం. నం. 6-1-69 (కొత్త) 174.27 చదరపు గజాలు మరియు BUA 562 fts భూమి (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నం. 1168/2010) **సరిహద్దులు:** ఉత్తరం: మంగళి పెంటయ్య మరియు బుక్క నాగయ్య ఇల్లు, దక్షిణం: కల్లెపు రాజయ్య ఇల్లు, తూర్పు: లేన్ మరియు రోడ్డు, పశ్చిమం: మంగళి బుచ్చయ్య ఇల్లు మరియు బహిరంగ స్థలం.

ప్రదేశం: సిద్దిపేట్
తేది: 02-06-2025
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



यूनियन बैंक Union Bank of India

**బ్రాంచ్ పేరు - న్యూ టౌన్ కామారెడ్డి**
**చిరునామా - ఎన్‌జిఓఎస్ కాలనీ**
**కామారెడ్డి - 503111**

**అమ్మకం గురించి రుణగ్రహీతకు తెలియజేస్తూ నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 6(2)/8 (6)**

To **తేది: 02-06-2025**

| | |
|---|---|
| **దరఖాస్తుదారు(లు):** మెర్సీ సాజి భర్త సాజి సామ్యూల్ ఇం.నం. ఎంఐజి 2/184, హౌజింగ్ బోర్డ్ కాలనీ, కామారెడ్డి-503111 | **సహ-దరఖాస్తుదారు(లు):** సాజి సామ్యూల్ తండ్రి సామ్యూల్ ఎల్ ఇం.నం. ఎంఐజి 2/184, హౌజింగ్ బోర్డ్ కాలనీ, కామారెడ్డి-503111 |

సర్/మేడమ్,

**విషయం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి శ్రీమతి మెర్సీ సాజి భర్త సాజి సామ్యూల్‌కి చెందిన ఆస్తి యొక్క అమ్మకం.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ టౌన్ కామారెడ్డి బ్రాంచ్, ఎన్జీవోస్ కాలనీ, కామారెడ్డి-503111, తెలంగాణ సెక్యూర్డ్ క్రెడిటార్ **06.09.2022**న డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది. దీనిలో నిర్దేశించిన సమయంలోపు మీరు బకాయిలను చెల్లించాలని కోరడం జరిగింది. నిర్దేశించిన వ్యవధిలోపు మీరు ఆ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(4)తో పాటు చదివిన రూల్ 6/8 కింద **13.12.2022**న సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అవసరం అయింది. ఇ-వేలం తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంకు చేసిన ఖర్చులతో పాటు చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13 (8)లో నిర్దేశించిన విధంగా మీ ఆస్తిని తిరిగి పొందవచ్చు.

**ఆస్తి షెడ్యూల్**

పూర్తిగా పూర్తయిన ఆస్తి అంతా (రెసిడెన్షియల్ పోర్షన్) తూర్పు వైపు, ఆర్‌సిసి రూఫ్ ఫ్లాట్ నెం: SF-2 (తూర్పు భాగం) రెండవ అంతస్తులోని "గురు రాఘవేంద్ర ఎన్‌క్లేవ్" ఓపెన్ ప్లాట్ నెం: 48లో ఉంది సర్వే నెం: 201/B, 201/2, 201/5, 201/6, 201/9B, 201/10A, 201/11, 201/12A, 201/12B, 201/13, 201/14, 201/15, 201/18, 205/1, 207/2, 207/3A, 207/4B, 207/7, 207/8A, 207/8B, 207/9, 208/7, 208/12, 208/13A, 208/13B, 208/13C, 208/15A, 208/17, 208/17A, 208/23, 208/28, 208/29, 208/30, 208/32 & 208/33 GPLP నం: 1/2005 మొత్తం 200 చదరపు గజాల ప్లాట్ ఏరియాలో, సాధారణ ప్రాంతాలు మరియు సాధారణ మెట్లతో సహా 630 చదరపు అడుగుల మొత్తం ప్లింత్ ఏరియాలో 33.33 చదరపు గజాల విభజించబడని 1/6వ వంతు వాటా **సరిహద్దులు: ప్లాట్ సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నం 45, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం 49, దక్షిణం: ప్లాట్ నం 47 **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: మెట్లు మరియు ఫ్లాట్ నం SF-2, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.

ప్రదేశం: న్యూ టౌన్ కామారెడ్డి
తేది: 02-06-2025
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



यूनियन बैंक Union Bank of India

**జహీరాబాద్ (10531)**
**మెయిన్ రోడ్ జహీరాబాద్**
**సంగారెడ్డి జిల్లా-502220**

**అమ్మకం గురించి రుణగ్రహీతకు తెలియజేస్తూ నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 6(2)/8 (6)**

To **తేది: 02-06-2025**

| | |
|---|---|
| రుణగ్రహీత/తనఖాదారు: 1. శ్రీ గొర్రె నవాజ్ రెడ్డి తండ్రి ఇంద్రారెడ్డి ప్లాట్ నం-51, వెంకటరమణ నగర్ కాలనీ, అలీపూర్, జహీరాబాద్ | రుణగ్రహీత/తనఖాదారు: శ్రీ గొర్రె దత్తారెడ్డి తండ్రి శ్రీ గొర్రె నవాజ్ రెడ్డి ప్లాట్ నం-51, వెంకటరమణ నగర్ కాలనీ, అలీపూర్, జహీరాబాద్ |

సర్/మేడమ్,

**విషయం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి శ్రీ గొర్రె నవాజ్ రెడ్డి తండ్రి ఇంద్రారెడ్డికి చెందిన ఆస్తి యొక్క అమ్మకం.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జహీరాబాద్ బ్రాంచ్, మెయిన్ రోడ్ జహీరాబాద్ సంగారెడ్డి జిల్లా-502220, తెలంగాణ సెక్యూర్డ్ క్రెడిటార్ **12.04.2021**న డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది. దీనిలో నిర్దేశించిన సమయంలోపు మీరు బకాయిలను చెల్లించాలని కోరడం జరిగింది. నిర్దేశించిన వ్యవధిలోపు మీరు ఆ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి **03.02.2022**న సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(4)తో పాటు చదివిన రూల్ 6/8 కింద సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అవసరం అయింది. ఇ-వేలం తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంకు చేసిన ఖర్చులతో పాటు చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13 (8)లో నిర్దేశించిన విధంగా మీ ఆస్తిని తిరిగి పొందవచ్చు.

**ఆస్తి షెడ్యూల్**

శ్రీ గొర్రె నవాజ్ రెడ్డి & శ్రీ గొర్రె దత్తారెడ్డి పేరుపై సంగారెడ్డి జిల్లా ఇప్పుడు జహీరాబాద్ మండలం & మునిసిపాలిటీ, అల్లిపూర్ గ్రామం & గ్రామ పంచాయతీ (గతంలో), వెంకటరమణ నగర్ కాలనీ వద్ద సెక్యూరిటీ ప్రాపర్టీ LP నం.17/17లోని సర్వే నం.64/A/3లోని ఇం.నం.19-18, ప్లాట్ నం.51, 146.66 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు 543.75 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాతో కూడిన నివాస భవనం సైట్ ప్రకారం **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం.50లో ఇల్లు, దక్షిణం: ప్లాట్ నం.52లో ఇల్లు, తూర్పు: ప్లాట్ నం.53 & ఓపెన్ ప్లేస్, పశ్చిమం: 20'-00' వెడల్పు గల రోడ్డు. డాక్యుమెంట్ ప్రకారం: ఉత్తరం: ప్లాట్ నం.50, దక్షిణం: ప్లాట్ నం.52, తూర్పు: ప్లాట్ నం.53 & ఓపెన్ ప్లేస్, పశ్చిమం: 20'-00' వెడల్పు గల రోడ్డు.

ప్రదేశం: జహీరాబాద్
తేది: 02-06-2025
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **శ్రీ. బొంపల్లి రాజేశ్వర్** తండ్రి సుదర్శన్ గారు దిగువ పేర్కొన్న షెడ్యూల్ ప్రాపర్టీకి సంబంధించి ఎస్ఆర్ఓ భైంసా వద్ద రిజిస్టర్ చేయబడిన ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ (లింక్) డాక్యుమెంట్స్ నంబర్లు **2072/2001** (31-10-2001న రిజిస్టర్ చేయబడింది),**తేదీ:10-02-1998, 2073/2001** (31-10-2001న రిజిస్టర్ చేయబడింది), **తేదీ: 10-02-1998, 922/2003, తేదీ: 12-05-2003** మరియు **923/2003**, తేదీ: **12-05-2003**ను పోగొట్టుకోవడం జరిగింది. పైన పేర్కొన్న ఆస్తి షెడ్యూల్‌కు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను ఎవరైనా కనుగొంటే, వాటిని క్రింద పేర్కొన్న కార్యాలయానికి తెలియజేయ వచ్చు / అప్పగించవచ్చు. ఇంకా నా క్లయింట్ షెడ్యూల్ లో పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందాలనుకుంటున్నారు. పేర్కొన్న లావాదేవీపై ఎవరికైనా ఏదైనా క్లెయిమ్ / ఆసక్తి / వివాదం ఉంటే, ఈ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు దిగువ సంతకందారుకి తెలియజేయవచ్చు, లేకుంటే, తదుపరి క్లెయిమ్‌లు / అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు నా క్లయింట్ ముందుకు కొనసాగడం జరుగుతుంది.

**ఆస్తి షెడ్యూల్**

నిర్మల్ జిల్లా, భైంసా మండలం, భైంసా కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, నర్సింహనగర్, భైంసా, వద్ద ఓపెన్ ప్లాట్ నెం. 85 లో, సర్వే నెం. 331/6 లో ఆర్‌సిసి బిల్డింగ్ హౌస్ నం. 4-3-216/2H/16, (అసెస్‌మెంట్ నం.1096006710), ఎల్.పి.నం. 52/70 మొత్తం వైశాల్యం 266.366 చదరపు గజాలు, ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 1097.16 చదరపు అడుగులు, మొదటి అంతస్తు వైశాల్యం 421.94 చదరపు అడుగులు మరియు రెండవ అంతస్తు వైశాల్యం 447.56 చదరపు అడుగులు, మొత్తం ప్లింత్ ఏరియా 1966.665 చదరపు అడుగులు ఉంది మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.86, పడమర: ప్లాట్ నం.84, ఉత్తరం: ప్లాట్ నం. 80, దక్షిణం: రోడ్డు.

**P. సంతోష్ కుమార్, అడ్వకేట్**
**#1-8-506/2/A/1, అద్నాన్ ఛాంబర్స్,**
**ప్రకాష్‌నగర్, బేగంపేట్**
**సికింద్రాబాద్ - 500016.**
**సెల్ : 09440067560**



## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **కృష్ణ పసుపులేటి తండ్రి వెంకటేశ్వర్లు పసుపులేటి** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్ గండిమైసమ్మ మండలం & మునిసిపాలిటీ, బహదూర్‌పల్లి గ్రామంలో ఉన్న కాకతీయ నగర్‌లోని సర్వే నం. 62/1-ఎ, ప్లాట్ నం. 201లోని, 222.2 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ యొక్క యజమాని మరియు పొసెసర్. ఎస్ఆర్ఓ మేడ్చల్ వద్ద ఈ లింక్ డాక్యుమెంట్‌లో రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1382/1987, తేదీ:21.01.1987, సంబంధించి పోగొట్టుకోవడం జరిగింది మరియు మీసేవా యాప్ నెం.1520090921145309 3192, తేదీ: 09.09.2021 ద్వారా పి.ఎస్. అంబర్‌పేట్ వద్ద ఫిర్యాదు చేయడం జరిగింది.

ఎవరైనా దానిని స్వాధీనంలో ఉంటే, ఏదైనా ప్రభుత్వ లేదా ప్రైవేట్ బ్యాంకు, ఆర్థిక సంస్థలు లేదా కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వానికి ఆసక్తి ఉన్న లేదా ఒప్పందాలు, తనఖాలు, తాత్కాలిక హక్కులు బహుమతి మొదలైన వాటిని కలిగి ఉన్న ఎవరైనా, ఈ పబ్లిక్ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 రోజుల వ్యవధిలోపు అన్ని సంబంధిత అసలు పత్రాలతో క్రింద సంతకం చేసిన వారిని సంప్రదించవచ్చు. గడువు తేదీ తర్వాత లేవనెత్తిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోరు మరియు నా క్లయింట్ బాధ్యత వహించడు మరియు బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థల నుండి రుణాలు తీసుకోవడానికి చట్టం మరియు విధానం ప్రకారం ముందుకు కొనసాగడం జరుగుతుంది.

స్థలం: కూకట్‌పల్లి, హైదరాబాద్
తేదీ: 11.09.2025

**R. వెంకటేశ్వరరావు, B.A., L.L.B.,**
**న్యాయవాది**
**హెచ్.నం.5-3-29, రామాలయం ఆలయం దగ్గర,**
**కూకట్‌పల్లి, హైదరాబాద్-72.**
**సెల్: 9391093566 / 8519985749.**



Bank of India

**ఖైరతాబాద్ బ్రాంచ్**
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్ ట్యాంక్,
హైదరాబాద్-500004, ఫోన్: 040-23323923, 23323924
క్రెడిట్ డిపార్ట్‌మెంట్, 23300449, టెలి ఫ్యాక్స్: 23321594

**స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 30.05.2025** ప్రకారము రుణగ్రహీత **శ్రీ నిరీక్షన్ బాబు పాదముత్తం,** హైదరాబాద్, ముషీరాబాద్, జమిస్తాన్‌పూర్ వద్ద భూమి 140.44 చ॥గ॥లు లేదా 117.4 చ॥మీ॥ల విస్తీర్ణములో 996 చ॥అ॥ల బిల్టప్ ఏరియా గల మున్సిపల్ ఇంటి నెం. 1-6-287/2/1 (పిటిఐ నెం. 1150105582) వారు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం గృహ రుణము (860975110000599) క్రింద **రూ. 63,91,872.42 ప్లస్ 29.05.2025 నుండి @10.25%** రేటు చొప్పున వడ్డీ + 2.00% అపరాధ వడ్డీ నెలవారి వాయిదాలపై ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ వాటిని కలుపుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.

**శ్రీ నిరీక్షన్ బాబు పాదముత్తం** రుణగ్రహీత(లు) రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 09 సెప్టెంబర్, 2025**న **స్వాధీనం** చేసుకోవడమైనదని సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

**శ్రీ నిరీక్షన్ బాబు పాదముత్తం** ను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము గృహ రుణము (860975110000599) క్రింద **రూ. 63,91,872.42 ప్లస్ 29.05.2025 నుండి @9.75%** రేటు చొప్పున వడ్డీ + 2.00% అపరాధ వడ్డీ నెలవారి వాయిదాలపై ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ వాటి క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తుల వివరణ:**

హైదరాబాద్, ముషీరాబాద్, జమిస్తాన్‌పూర్ వద్ద 140.44 చ॥గ॥లు లేదా 117.4 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో 996 చ॥అ॥ల బిల్టప్ ఏరియా గల మున్సిపల్ ఇంటి నెం. 1-6-287/2/1 (పిటిఐ నెం. 1150105582) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం. 1-6-287/7/1, దక్షిణం: శ్రీమతి బొజ్జ మంజులకు చెందిన ఇంటి నెం. 1-6-287/2, తూర్పు: 20-0 వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి ఇల్లు.

**తేది: 09.09.2025**
**ప్రదేశం: హైదరాబాద్**
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్



Bank of India

**ఖైరతాబాద్ బ్రాంచ్**
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్ ట్యాంక్,
హైదరాబాద్-500004, ఫోన్: 040-23323923, 23323924
క్రెడిట్ డిపార్ట్‌మెంట్, 23300449, టెలి ఫ్యాక్స్: 23321594

**స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 03.05.2025** ప్రకారము రుణగ్రహీత **శ్రీ కమల్ చావ్లా,** తెలంగాణ, సంగారెడ్డి జిల్లా, రామచంద్రాపురం టౌన్ మరియు మం॥, కాకతీయ నగర్ కాలనీ (శ్రీ సాయి నగర్) వద్ద సర్వే నెంలు. 178, 179, 180, 181, 183, 184, 186, 187 మరియు 188 లలోని ప్లాట్ నెం. 39లో 148 చ॥గ॥లు లేదా 123.72 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతో నిర్మించబడిన మొత్తం 3641 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (1072 చ॥గ॥లలో గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1072 చ॥అ॥లలో 1వ అంతస్తు, 1072 చ॥అ॥లలో 2వ అంతస్తు, 425 చ॥అ॥లలో 3వ అంతస్తు) గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు గా ఉన్న మున్సిపల్ ఇంటి నెం. 25-29/18/54/1 (జిహెచ్ఎంసి పిటిఐఎన్ నెం. 1130500408) వారు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం గృహ రుణము (860975110000674) క్రింద **రూ. 98,80,729.91 ప్లస్ 02.05.2025 నుండి @9.40%** రేటు చొప్పున వడ్డీ + 2.00% అపరాధ వడ్డీ నెలవారి వాయిదాలపై ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ వాటిని కలుపుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.

**శ్రీ కమల్ చావ్లా** రుణగ్రహీత(లు) రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 09 సెప్టెంబర్, 2025**న **స్వాధీనం** చేసుకోవడమైనదని సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

**శ్రీ కమల్ చావ్లా** ను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము గృహ రుణము (860975110000674) క్రింద **రూ. 98,80,706.92 ప్లస్ 29.06.2024 నుండి @8.35%** రేటు చొప్పున వడ్డీ + 2.00% అపరాధ వడ్డీ నెలవారి వాయిదాలపై ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ వాటి క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తుల వివరణ:**

తెలంగాణ, సంగారెడ్డి జిల్లా, రామచంద్రాపురం టౌన్ మరియు మం॥, కాకతీయ నగర్ కాలనీ (శ్రీ సాయి నగర్) వద్ద సర్వే నెంలు. 178, 179, 180, 181, 183, 184, 186, 187 మరియు 188 లలోని ప్లాట్ నెం. 39లో 148 చ॥గ॥లు లేదా 123.72 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతో నిర్మించబడిన మొత్తం 3641 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (1072 చ॥గ॥లలో గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1072 చ॥అ॥లలో 1వ అంతస్తు, 1072 చ॥అ॥లలో 2వ అంతస్తు, 425 చ॥అ॥లలో 3వ అంతస్తు) గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు గా ఉన్న మున్సిపల్ ఇంటి నెం. 25-29/18/54/1 (జిహెచ్ఎంసి పిటిఐఎన్ నెం. 1130500408) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 40, దక్షిణం: ప్లాట్ నెం. 38, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 36.

**తేది: 09.09.2025**
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్



Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

# కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఇం.నం.15-8-1105, మొదటి అంతస్త, వరదయ్య నగర్, మమతా హాస్పిటల్ రోడ్,
ఖమ్మం-507002, ఫోన్: 08742-298955, సెల్ నం. 7625079213
E-mail:khammam@canfinhomes.com, Web.www.canfinhomes.com

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**
**అనుబంధం-IV-A [నియమం 9 (1) నిబంధన చూడండి]**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 9(1)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

ఇందుమూలముగా ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా **కుమ్మరి చంద్రకాంత్ తండ్రి వెంకటేశ్వర్లు మరియు కుమ్మరి రమ్య భర్త కుమ్మరి చంద్రకాంత్** నుండి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన **రూ. 30,78,321/- (రూపాయలు ముప్పై లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల ఇరవై ఒకటి మాత్రమే) 11-09-2025** నాటికి, అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలను రాబట్టుకొనేందుకు **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** ఖమ్మం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి **భౌతిక స్వాధీనం** చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రకారం **29-09-2025**న ఇ-వేలం నిర్వహించబడుతుంది. రిజర్వ్ ధర **రూ.25,00,000/- (రూపాయలు ఇరవై ఐదు లక్షలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ. 2,50,000/- (రూపాయలు రెండు లక్షల యాభై వేలు మాత్రమే).**

**స్థిరాస్తి సంక్షిప్త వివరణ**

ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం జిల్లా ఉమ్మడి సబ్ రిజిస్టర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ప్రకాష్ నగర్ వద్ద సర్వే నం. 274/ఎఎ & 275, ప్లాట్ నెం.70 పార్ట్ యొక్క 169-31 చదరపు మీటర్లకు సమానమైన 100-00 చదరపు గజాల విస్తీర్ణం యొక్క యావత్తు మరియు **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.65 పార్ట్, **పడమర:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.69, **దక్షిణం:** ప్లాట్ నెం.70 పార్ట్.

తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్: ఏమీ లేవు

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ https://www.canfinhomes.com/SearchAuction.aspxలో అందించబడ్డాయి. ఇ వేలంలో పాల్గొనడానికి లింక్: www.bankeauctionwizard.com

తేది: 12-09-2025
ప్రదేశం: ఖమ్మం
సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లి.

## సాయి మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమం...

కోదాడ సెప్టెంబర్ 11 (సాక్ష్యం)

కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామం లోని సాయి మందిరంలో మౌనిక సంతోష్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు గురువారం





ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తామని తెలియజేశారు. తమకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అన్నదాతలను ఘనంగా దేవాలయ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు, శ్రీనివాసరావు, శరబేశ్వరరావు, రంగారావు, అర్చకులు సాయి శర్మ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: సీఐ శివశంకర్

కోదాడ సెప్టెంబర్ 11 (సాక్ష్యం)

మహిళలు, విద్యార్థినులు ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోదాడ టౌన్ సీఐ శివశంకర్ అన్నారు.




కోదాడలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం పోలీస్ భరోసా కార్యక్రమంలో భాగంగా పలు రకాల నేరాలు, మోసాలు, వాటి నియంత్రణపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు సమస్యలుంటే అధ్యాపకులు, అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని, బెట్టింగ్ యాప్ లకు బలి కావొద్దన్నారు. విద్యార్థులు పోలీస్ కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదురవుతాయని, మాదకద్రవ్యాలు, ఆన్ లైన్ జూదంలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉ ండాలన్నారు. విద్యార్థినులు, మహిళలకు సమస్యలుంటే షీ టీం నంబర్ 87126 86056, సైబర్ మోసాలపై 1930, వేధింపులపై 100 నంబర్ కు సమాచారం ఇవ్వాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హనుమాన్ నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ మాధురి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో కొల్లూరి వెంకటేశ్వర్లు కు ఘన సన్మానం

### దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు

కోదాడ సెప్టెంబర్ 11 (సాక్ష్యం )

మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం సాయి మందిరంలో కొల్లూరి వెంకటేశ్వర్లుకు దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. నల్లబండగూడెం



గ్రామానికి చెందిన కొల్లూరు వెంకటేశ్వర్లు ఆటో నడుపుతూ జీవనోపాధి పొందుతున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజు హుజూర్నగర్ రోడ్డు లో ఉన్నటువంటి అమృత హాస్పిటల్ వద్ద ఒక వృద్ధ మహిళని ఆటోలో ఎక్కించుకొని ఆ తదుపరి ఆమెను యూనియన్ బ్యాంకు వద్ద వదిలి వెళ్ళినాడు. ఆ మహిళ లక్ష రూపాయల నగదు , రెండు తులాల బంగారం కలిగిన బ్యాగును ఆటోలో మర్చిపోవడం జరిగింది. ఆటో తిప్పుకొని వెనుకకు వచ్చిన తర్వాత సదరు బ్యాగును గమనించిన కొల్లూరు వెంకటేశ్వర్లు నిజాయితీగా అట్టి బ్యాగును తిరిగి అ మహిళ దగ్గరికి వెళ్లి మహిళ మర్చిపోయిన బ్యాగు అందులో ఉన్న నగదును బంగారాన్ని బ్యాంకులో ఉన్న మహిళ వద్దకు వెళ్లి తిరిగి ఇవ్వటం జరిగింది. స్వార్థంతో కూడిన సమాజంలో వెంకటేశ్వర్లు లాంటివారు ఉండటం చాలా అరుదు. నిస్వార్ధంగా నిజాయితీగా తనకు దొరికిన లక్ష రూపాయల నగదును , బంగారాన్ని తిరిగి సదరు మహిళలకు అప్పగించిన కొల్లూరు వెంకటేశ్వర్లు ని పూల దండలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శరబేశ్వరరావు, రంగారావు, నలపాటి ఆదినారాయణ, అర్చకులు సాయి శర్మ, ముంద్ర రామారావు, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రైతులకు సరిపడ యూరియా నిల్వ

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

కోదాడ సెప్టెంబర్ 11 (సాక్ష్యం)

సూర్యాపేట జిల్లాలో యూరియా సరిపోను ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాలలో పలు ఎత్తిపోతల పథకాలు, ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....రైతులు ఎంత అవసరం ఉంటే అంతే యూరియాను తీసుకోవాలని ముందస్తుగా తీసుకొని నిల్వ చేసుకోవద్దని రైతులకు సూచించారు. నేడు సూర్యాపేట జిల్లాకు వ్యాగన్ యూరియా వచ్చిందని వాటిని వ్యవసాయ అధికారుల ద్వారా జిల్లాలో పిఏసిఎస్, ఆగ్రో సెంటర్ లకు సరఫరా చేసి రైతులకు పంపిణి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నామన్నారు. హుజూర్ నగర్, కోదాడ నియోజక వర్గాలలో ఎత్తిపోతల పథకాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో నిర్మిస్తున్న రాజీవ్ లిఫ్ట్ ఇరిగేషన్, వెల్లటూరు వద్ద ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల హైదరాబాద్



లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన ఇరిగేషన్ ప్రాజెక్టు ల పురోగతిపై రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించి వేగవంతంగా పనులు పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారని తెలిపారు. వెల్లటూరు గ్రామంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కు సంబంధించి అక్కడక్కడ భూసేకరణకు సంబంధించి టైటిల్, సరిహద్దులు, అటవీ శాఖ వివాదాలు ఉన్నాయని వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించటం జరిగిందని అన్నారు. సమస్య ఉన్నా రైతులతో విడివిడిగా మాట్లాడి, ఆ భూములకి సంబందించిన ఆధారాలు జతపర్చి ఆర్డీఓ కి దరఖాస్తు సమర్పించాలని వాటిని 15 రోజులలో పరిశీలించి చట్ట ప్రకారం రైతులకు న్యాయం చేస్తామని అన్నారు. ఇప్పటికే ముత్యాల బ్రాంచ్ కెనాల్ కు సంబంధించి భూసేకరణ పూర్తయిందని గ్రామాల వారీగా జాబితా జారీచేసి ఎలాంటి వివాదం లేని రైతులకు 30 కోట్ల రూపాయలు నష్టపరిహారం కింద రైతులకు చెల్లించడం జరిగిందని అన్నారు. వర్షాలు తగ్గినందున ఎక్కువ మిషనరీని ఏర్పాటు చేసుకొని, కావాల్సినన్ని పైపులు సమకుర్చుకొని, ఎక్కువ సిబ్బందిని నియమించి పైప్ లైన్లు త్వరగా వేయాలని అదేవిధంగా పంప్ హౌస్ నిర్మాణ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం చింతలపాలెం మండల కేంద్రంలో అలాగే, కోదాడ మండలంలోని



నల్లబండగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతిలో జరుగుతున్న సైన్స్ క్లాసు సందర్శించి విద్యార్థుల యొక్క నోట్ బుక్స్ ను పరిశీలించి నిజ జీవితంలో ఉపయోగపడే వాటి బేసిక్ కెమికల్ ఫార్ములాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, తహసిల్దార్ సురేందర్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈలు అశోక్, సత్య నారాయణ, డిఈ స్వామి, ఏఈ శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ ఆదిత్య, అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

## సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో చెర్చాలి .. పోరాట యోధులను అవమానపరిచిన చరిత్ర బిజెపిది

చిట్యాల, సెప్టెంబర్ 11(సాక్ష్యం):

నైజాం పాలనకు వ్యతిరేకంగా వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు పింఛన్ ఇవ్వకుండా నివాళులు అర్పించే హక్కు బీజేపీ కి లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం అన్నారు. చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను మృతవీరుల స్మార్త స్తూపం వద్ద గురువారం ఆయన ప్రారంభించి ఎంఎల్ సి మాట్లాడతు ప్రపంచ చరిత్రలో మహెూజ్వల ఘట్టం రైతాంగ సాయుధ పోరాటమని, ఈ పోరాటంలో అనివర్గాల ప్రజలు ప్రత్యకించి ముస్లింలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పాల్గొన్నారనీ, కాగా నేడు కొన్ని శక్తులు మతాలకు ఆపాదించడం అవివేకమని అన్నారు. ఆ కాలంలో భూస్వాములు, దొరలు, దేశముఖులు గ్రామాలలో బడుగు బలహీన వర్గాల ప్రజలపై చేసిన అరాచకాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు కొనసాగించిన ఉద్యమం రైతాంగ సాయుధ పోరాటమని అభివర్ణించారు. ఈ ప్రాంతంలోని రైతులు, ప్రజలు నైజాం పాలకుల హింస, అరాచకాలకు గురవుతున్న సందర్భంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు నడుం బిగించి వారికి అండగా నిలిచి పోరాటం చేసిన చరిత్ర మరుగున పడిపోలేదని, అట్టి చరిత్రను బిజెపి నాయకులు తెలుసుకోవాలని అన్నారు. గుండ్రాంపల్లి గ్రామంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రా%శీ% చందర్రావు ఇటీవల పర్యటించి గ్రామంలోని అమరవీరులకు నివాళు లు అర్పించడం హాస్యాస్పదంగా ఉ ందని అన్నారు. సాయుధ పోరాట%శీ%కు సంబంధం లేకుండా మతపరమైన పోరాటంగా మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందన్నారు. బిజెపి చర్యల కారణంగా అమరుల ఆత్మ




ఘోషిస్తుందని అన్నారు. సాయుధ పోరాట చరిత్రను చెరిపేయడానికి భారతీయ జనతా పార్టీ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని విమర్శించారు. నైజాం పాలకుల నడ్డి విరిచి వారి నుండి ఈ ప్రాంత ప్రజలను కాపాడిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. ఇలాంటి సాయుధ రైతాంగ పోరాట చరిత్రను తెలంగాణ రాష్ట్రంలో పాఠ్యపుస్తకాలలో చేర్చి భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని, వారి స్ఫూర్తితో ప్రతి కమ్యూనిస్టు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజా రామచంద్రం బొల్లుగు నర్సింహా, నల్పరాజు రామలింగయ్య, మండల కార్యదర్శిలు ఎండి అక్బర్, చాపల శ్రీనివాస్, నల్పరాజు సతీష్, గీతాపనివారల సంఘం జిల్లా కార్యదర్శి బోడిగె సైదులు, గ్రామ శాఖ కార్యదర్శి జిల్లా సత్యం, సహాయ కార్యదర్శి కేతారాజు అంజయ్య సీమ అంజయ్య, నాయకులు జిల్లా యాదయ్య, బోడిగె బక్క శెట్టి, జిల్లా లక్ష్మయ్య, ముదిగొండ మురళి కృష్ణ, బరిగెల వెంకటేష్ సీమ వెంకటేష్, రత్నం లింగస్వామి, షేరిఫ్, నర్రా శేఖర్ రెడ్డి, దుదిగామ మల్లయ్యలి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వం

## వరంగల్ పట్టణంలో ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ):




రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం బీసీల పట్ల వివక్షతకు నిదర్శనమని ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. తక్షణమే 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని కోరారు. ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీల పట్ల పాలకుల వివక్షతను ఎండగడుతూ వరంగల్ ఓంకార్ భవన్ నుంచి చౌరస్తా వరకు వందలాది మందితో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన నిర్వహించిన ఆందోళనలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 56% బీసీలు ఉంటే కేవలం 42% బీసీ రిజర్వేషన్లు తీర్మానించడం అన్యాయమని కనీసం 42% బీసీ రిజర్వేషన్లనైన అమలు చేస్తారని అనుకుంటే కేంద్ర ప్రభుత్వం మోకాలడ్డడం దారుణం అన్నారు. దేశంలో ఆరు శాతం కూడా లేని ఓసీలకు 10 శాతం రిజర్వేషన్లను ప్రకటించి అగ్రవర్ణ ఆధిపత్యాన్ని మోడీ ప్రభుత్వం ప్రదర్శించిందని ఇప్పటికైనా బీసీల పట్ల బీజేపీ మోడీ ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి తమిళనాడు తరహాలో జనాభా కనుగుణంగా బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సరైన సమయంలో జరపకుండా గ్రామాల్లో వార్డుల్లో సమస్యలు పేరుకుపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక సంస్థలకు సరైన విధంగా నిధులు కేటాయించకపోవడం జరుగుతుందని ఇప్పటికైనా తక్షణమే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

బీసీలకు చట్టసభలలో సంపదలో జనాభా కరమునంగా సామాజిక న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఉ ద్యమాలు అవుతాయని హెచ్చరించారు. అనంతరం జిల్లా నాయకత్వం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి డిఆర్ఓ విజయలక్ష్మికి మెమోరాండం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర




జిల్లా నాయకులు కన్నం వెంకన్న కుసు%శీ%బ బాబురావు వంగల రాగసుధ కనకం సంధ్య సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి మాలోత్ ప్రత్యూష మహమ్మద్ ఇస్మాయిల్ గణిపాక ఓదేలు మెహబూబ్ పాషా పరిమళ గోవర్ధన్ రాజు ఐతం నాగేష్ ఎగ్గెని మల్లికార్జున్ తాటికాయల రత్నం మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య ఎండి అక్బరుద్దీన్ దామెర రమేష్ నలివెల రవి బాపు రామస్వామి సిరిబొమ్మల భాస్కర్ సామిడి రవి జక్కా అశోక్ పూలమ్మ లావణ్యలతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# రసాభాసగా కొమ్మాల గ్రామసభ

వరంగల్ సెప్టెంబర్ 11 ( సాక్ష్యం న్యూస్ ) :

గీసుగొండ మండలం కొమ్మాల అంగడి రోడ్డు నిర్మాణ కోసం గ్రామ సభను పోలీసు బందోబస్తు నడుమ నిర్వహించగా, గ్రామ సభరణరంగాన్ని తలపించింది. మండలంలోని కొమ్మాల గ్రామపంచాయతీ పరిధి అంగడి రోడ్డు నిర్మాణ పనులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గత నెలలో



శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే రోడ్డు పనులు పూర్తిచేయగా కొమ్మల గ్రామపంచాయతీ నుండి నిధుల కొరకై గతంలో రెండుసార్లు గ్రామసభ నిర్వహించగా గ్రామస్తులు రోడ్డు నిర్మాణానికి అంగీకారం తెలపలేదు. మళ్లీ ఇదే విషయంపై గురువారం పోలీసు బందోబస్తు నడుమ గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. అయితే కొమ్మాల అంగడి రోడ్డు నిర్మాణానికి తమ గ్రామపంచాయతీ నిధుల నుండి కేటాయించవద్దని కొండ వర్గీయులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టుపట్టగా, గ్రామపంచాయతీ నిధులనుండి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే రేవూరి వర్గీయులు పట్టుబట్టడంతో గ్రామసభ రణరంగంలా మారింది. మెజారిటీ గ్రామస్తులు రోడ్డు నిర్మాణానికి అంగీకరించలేదు. దీంతో ఎంపీడీఓ పాక శ్రీనివాస్ గ్రామసభను వాయిదా వేసి గ్రామసభ నుండి వెళ్లిపోయారు.

# రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై సీఎం సమీక్ష సమావేశం

– ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్త రైల్వే లైన్లు ప్రస్థావించిన ఎంపీ డా కడియం కావ్య



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :** హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పైన జరిగిన సమీక్ష సమావేశంలో భాగంగా వరంగల్ కు సంబంధించి రైల్వే సమస్యలపై ఎంపీ డా.కడియం కావ్య ప్రస్తావించారు. ప్రధానంగా కాజీపేట రైల్వే స్టేషన్ ముందు బస్టాండ్ నిర్మాణం చేపట్టాలన్నారు. రైల్వేకు సంబంధించిన స్థలం బస్టాండ్ నిర్మాణానికి కేటాయిస్తే.. దానికి బదులుగా మరో చోట రైల్వేకు స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని ఎంపీ తెలియజేశారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ మరో ప్రాంతంలో స్థలం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రజలు, రైల్వే ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మల్టీ మోడల్ బస్టాండ్ నిర్మాణానికి సహకరించాలని ఎంపీ కోరారు. రైల్వే శాఖ మంత్రి దీనికి సంబంధించి ఆదేశాలను కూడా సంబంధిత జోనల్ అధికారులకు అందజేస్తామని వెల్లడించారు.అలాగే భూపాలపల్లికి కొత్త రైల్వే స్టేషన్, రైల్వే లైన్‌ను మంజూరు పై ఎంపీ ప్రస్తావించారు. భూపాలపల్లి సింగరేణి కాలరీస్, జెన్ కో నుండి బొగ్గును రవాణా చేయడానికి ట్రక్కులపై ఆధారపడుతుందన్నారు. రైల్వే లైన్ మంజూరు అయితే రోడ్డు ప్రమాదాలు, కాలుష్యం, సరుకు రవాణా ఖర్చులను తగ్గిస్తుందని, ప్రయాణీకుల ప్రయాణంతో పాటు ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుందని తెలిపారు.అదేవిధంగా కాజీపేటను రైల్వే డివిజన్ చేస్తే రాష్ట్రంలోని రెండో అతిపెద్ద నగరం వరంగల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాజెక్టులు ప్రయాణం, వాణిజ్యా రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఉద్యోగ కల్పన, వ్యాపార వృద్ధి, వరంగల్ కీలకమైన కనెక్టివిటీ హబ్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. కాజీపేట డివిజన్ ఏర్పాటుతో రైల్వేకు అత్యధిక రెవెన్యూ అందించబడుతుందని తెలిపారు. ఈ మేరకు నూతన బైపాస్ లైన్ ల విషయాన్నీ కూడా ఎంపీ ప్రస్తావించారు. నష్కల్ నుండి వరంగల్ నగరానికి రెండు రైల్వే బైపాస్ లైన్లు, ఒకటి నష్కల్ నుండి చింతపల్లి వరకు మరియు నష్కల్ నుండి హసన్ పర్తి వరకు రైల్వే డిపార్ట్మెంట్ ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. ఓఆర్ ఆర్ నిర్మాణం కారణంగా ఇప్పటికే రైతులు నష్టపోయారని అన్నారు. మరోసారి ఈ రైల్వే లైన్ల కారణంగా రైతులు మరిన్ని భూముల కోల్పోయి వ్యవసాయ రంగం చిన్న భిన్నం కానుందన్నారు. ట్రయాంగిల్ రైల్వే విధానంతో వరంగల్ నగర అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. అక్కడి రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అలైన్మెంట్ మార్చి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వివరించారు. ఇప్పటికే పలుమార్లు ఈ సమస్యల పరిష్కారం కొరకు కేంద్ర మంత్రులను అధికారులను కలిసిన ఎంపీ డా.కడియం కావ్య మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని రైల్వే మంత్రిని కలిసి వినతిపత్రం అందజేస్తానని వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ట్రాన్స్ పోర్ట్ అండ్ బిల్డింగ్స్ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో పాటు పలు విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు వెంటనే రైతులకు యూరియా అందించాలి

కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నెం పాపిరెడ్డి



**కోదాడ సెప్టెంబర్ 11 (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మి పురం గ్రామంలో గురువారం కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నెం పాపిరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నెలరోజులుగా రైతన్నలు యూరియా కోసం పడుతున్న అగచాట్లు చూసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రాలకు సరిపడ యూరియాను అందించాలని రైతు సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నాం. దేశవ్యాప్తంగా యూరియా సంక్షోభం చేస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారు. యూరియా కొరత వలన దిగుబడులపై ప్రభావం చూపుతుందని ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది ఇకముందు నష్టం జరగకుండా వెంటనే స్పందించి రాష్ట్రాలకు యూరియా అందించాలని కౌలు రైతు సంఘం పక్షాన డిమాండ్ చేయడం జరిగినది. రైతులు, నాయకులు పాల్గొన్నారు.

చిన్న కాపర్తిలో సిపిఎం

## ప్రజా సంఘాలలో పలువురి చేరిక




**చిట్యాల సెప్టెంబర్ 11(సాక్ష్యం)** చిన్న కాపర్తి లో బుధవారం జరిగిన సిపిఎం సభలో పాల్గొన్న పలువురు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య ల సమక్షంలో ఆ గ్రామానికి చెందిన రూపని యాదయ్య,రూపని వెంకటయ్య ఇతర కుటుంబాలకు వారు ప్రజా సంఘాలలో సిపిఎం పార్టీలు చేరారు.పార్టీ, ప్రజా సంఘాల కార్యక్రమాలకు ఆకర్షితులై సిపిఎం ప్రజా సంఘలలో చేరడం జరుగింది కండువాలు కప్పి పార్టీ లోకి స్వాగతించినట్లు తెలిపారు.

## యూరియా అందక మొక్కజొన్న పంట నష్టం

**ఖానాపురం సెప్టెంబర్ 11( సాక్ష్యం న్యూస్ ) :** యూరియా అదునుకు అందక నాలుగు ఎకరాల మొక్క జొన్న పంట పనిరాకుండా పోయిందని బాధిత రైతు శ్రీను అందోళన వ్యక్తం చేశారు. బాధిత రైతు కథనం ప్రకారం వరంగల్ జిల్లా ఖానాపురం మండలం గొల్లగూడెం తండాకు చెందిన తేజావత్ శ్రీనుతనకు ఉన్న 5 ఎకరాల భూమిలో మొక్కజొన్న పంటను సాగు చేశాడు. యూరియా కొరతతో తనకు దొరికిన యూరియా బస్తా తో ఒక ఎకరం మాత్రమే వేయడం జరిగిందన్నారు. ఎకరం మొక్క జొన్న పంట మాత్రమే అనుకూలంగా ఉందన్నాడు. మిగతా నాలుగు ఎకరాలు పంట పనికి రాకుండా పోయిందని అవేదన వ్యక్తం చేశాడు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి యూరియ్ అందక పంట నష్టపోవడం జరిగిందని వాపోయాడు. ప్రభుత్వాలు రైతులకు కనీసం యూరియను అందించలేని నిస్సహాయ స్థితిలో ఉంటే రైతుల పరిస్థితి ఏమిటని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం యూరియాను అందించాలని రైతులు కోరుతున్నారు.



# అవార్డు గ్రహీతలకు సన్మానం




**కోదాడ సెప్టెంబర్ 11 (సాక్ష్యం )** దొడ్డి కొమరయ్య సినిమా , సహనిర్మాతల ఆధ్వర్యంలో, కోదాడ బాలుర ఉన్నత పాఠశాల , సెకండరీ గ్రేడ్ టీచర్ బడుగుల సైదులుకి, డాక్టర్ పెండెం కృష్ణ కుమార్ ఫౌండేషన్ సారథ్యంలో, బెస్ట్ టీచర్ అవార్డు మరియు ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న, ముక్కామల, జానకిరామ్ కు గురువారం అభినందనలు తెలిపారు. ఎంఈఓ, మహమ్మద్ సలీం పాషా, ప్రధానోపాధ్యాయులు మార్కండేయులు, దొడ్డి కొమరయ్య సినిమా సహ నిర్మాతలు అంకతి అనసూయ, షేక్ మజాహర్, రావూరి భవాని, ఉప్పతల కోటమ్మ, కర్ల విజయరావు స్కూలు స్టాపు పాల్గొన్నారు

## గుత్తా అమిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**చిట్యాల సెప్టెంబర్ 11(సాక్ష్యం)** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీ లో కి ఆహ్వానించారు.పార్టీ లో చేరిన వారి లో అంతటి నాగరాజు, అంతటి నరేష్, వేలిమినేటి లింగా రెడ్డి,మర్రి రాములు,మర్రి శంకరయ్య ,జనపాల స్వామి, కురుపటి ఊషయ్య, వడ్డేపల్లి నర్సింహ ,బొడ్డు యాదయ్య, బొడ్డు రాము ఈ కార్యక్రమమం లో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు,పోలగోని స్వామి,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య, జనపాల శ్రీను, కురుపటి లింగయ్య,పాకాల దినేష్ ,బోయ స్వామి, రూపని చంద్రయ్య ,బోయ రాములు, బోయ లక్ష్మయ్య మర్రి సత్తయ్య,జనపాల రాము,వసుకుల శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను అందించలేని కాంగ్రెస్ ప్రభుత్వం

– అశోక్‌నగర్‌లో వంటవార్పు






**ఖానాపురం సెప్టెంబర్ 11( సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో గురువారం ఉదయం యూరియా కొరతను నిరసిస్తూ వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు. యూరియాను అందించలేని కాంగ్రెస్ అసమర్థ పాలనపై నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా నిరసనలో పాల్గోన్న మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. యూరియా కోసం రైతులు రోడ్డెక్కి నిరసనలు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యేకు రైతుల గోస కనబడడం లేదా అని ప్రశ్నించారు. యూరియా పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని రైతులను కావాలని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. రెండు రోజుల్లో యూరియా కొరతను తీర్చకపోతే ఖానాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసనకు దిగుతుందని, రోడ్ల మీదనే వంటావార్పులు జరుగుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధికారం ఉన్న లేకపోయినా రైతుల క్షేమం కొరకు సంక్షేమం కొరకు బి ఆర్ఎస్ పార్టీ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ రామసహాయం ఉపేందర్ రెడ్డి అశోక్ నగర్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముచ్చ యాదగిరి యూత్ అధ్యక్షుడు నోముల నరేష్ పార్టీ సీనియర్ నాయకులు పెళ్లి మోహన్ ముద్దంగుల యకాంతం జెట్టి వెంకన్న కూస,లింగమూర్తి కూస స్వామి బసనబోయిన యాకయ్య బండోజూ లాలు బండి రవి రేపాక సురేష్ చిలకల కుమారి కర్ర రమేష్ వట్టం రమేష్ బానోతు వీరన్న మక్కా విజయ్ మహిళలు రైతులు పాల్గోన్నారు.

**యూరియా కోసం రైతులు ముందస్తు లైన్:**

ఖానాపురం మండల కేంద్రంలోని మన గ్రోమార్ లోకి యూరియా వస్తుందని ప్రాథమిక సమాచారం మేరకు రైతులు రైతు వేదిక వద్ద యూరియా కోసం టోకెన్స్ తీసుకుందామని ముందస్తుగా లైన్ కట్టారు. రైతు వేదిక వద్దకు ఏవో గాని ఏఈఓ గాని లేకపోవడంతో ఆగ్రహించిన రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవసాయ శాఖ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారికి మండల మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సంఘీభావం తెలిపారు. విషయం తెలుసుకున్న ఖానాపురం ఎస్ఐ రఘుపతి వచ్చి మాజీ ఎంపీపీ తో మాట్లాడి రైతులకు నచ్చజెప్పి రైతు వేదిక ముట్టడిని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం ఉపసర్పంచ్ మెడిద కుమార్ భూక్య రాములు భూక్య హరి భూక్య డోలి మెరుగు సాంబయ్య స్వామి ఉప్పల్ రెడ్డి చాగంటి వెంకటేశ్వర్లు బొంత మొగిలి చీమల సత్యం రైతులు మహిళా రైతులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం పై అధికారులు దృష్టి పెట్టాలి

– పాఠశాలల్లో, వసతి గృహాలల్లో విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలి

– జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్.11 (సాక్ష్యం న్యూస్)** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గూడూరు మండలం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మండల ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వచ్చే పేషెంట్ లకు సరిపడా మందులు ఉండేలా వైద్యాధికారులు తగు చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో పేషెంట్ లకు అందుతున్న వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల విద్యాలయం లోని వంటగదిని, విద్యార్థుల వసతి గదులను, విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజన సదుపాయాలపై పరిశీలించారు. విద్యార్థుల యొక్క గదులు పరిశుభ్రంగా ఉండాలని మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన పిఏఎఫ్ నాయకుడు కొత్తపల్లి

– ఎస్సీ కమిషన్ చైర్మన్ దృష్టికి “ కురిచేడు” రెవిన్యూ పంచాయతీ..?

– బాధితుడు మరియబాబు పక్షాన “ ఎస్సీ కమిషన్ “ అండగా నిలుస్తున్న వైనం..!

– ఘటనల్లోని “ లంచగొండి రెవిన్యూ “ అధికారుల చుట్టూ బిగిస్తున్న ఉచ్చు..?

– ఎస్సీ అట్రాసిటీ కేసులో “ మందకొండిగా “ పురోగతి పై స్పెషల్ ఫోకస్ చేయనున్న “ ఎస్సీ కమిషన్ “..?

– బాధితునికి అండగా “ పిఏఎఫ్ “ “ పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ “లు





**ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** గత కొంతకాలంగా ప్రకాశంజిల్లా కురిచేడు రెవిన్యూ శాఖలో కొందరు లంచగొండి అధికారులు ప్రదర్శించిన అత్యుత్సహంకు అతి త్వరలోనే సస్పెన్షన్ల వేటు పడనున్నట్లుగా పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్ గురువారం నాడు కురిచేడు లో నిర్వహించిన సదరు పాత్రికేయుల సమావేశంలో తెలపడం జరిగింది. ఈ నేపథ్యంలో భాగంగానే కురిచేడు గ్రామ నివాసి షెడ్యూల్ కులానికి చెందిన “ కంభంపాటి మరియబాబు “ కు జరిగిన అన్యాయంకు ఆది నుండిపీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా వ్యవస్థాపకులు “ పులిగుజ్జు సురేష్ “ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు “ కొత్తపల్లి విజయ్ కుమార్ “ నేతృత్వంలో పక్క ప్రణాళికలతో చట్ట ప్రకారంగా బాధితునికి అండగా నిలుస్తూ గడిచిన ఆరునెలల్లో కురిచేడు రెవిన్యూ అధికారుల వద్దకు,కురిచేడు పోలీస్ స్టేషన్ అధికారుల వద్దకు,కనిగిరి ఆర్డిఓ వద్దకు, మార్కాపురం సబ్ కలెక్టర్ వద్దకు,ప్రకాశంజిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ వద్దకు క్రమంగా బాధితునికి జరిగిన అన్యాయం పై అలుపెరగని పోరాటం కొనసాగిస్తూనే వచ్చారు.ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన విభాగంలో బాధితుడు మరియబాబుకు వ్యతిరేక వర్గానికి రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండడంతో బాధితునికి న్యాయం అందని ద్రాక్ష పండు వలె ఊరిస్తూనే వస్తుంది.దీంతో బాధితునికి అండగా నిప్పుకు గాలి తోడైనట్లుగా “ పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ “ జిల్లా అధ్యక్షులు “ షేక్.మగ్బుల్ భాష “ మరియు ఆయన టీం సభ్యులు జరిగిన యదార్థ సంఘటనకు పక్కా ఆధారాలతో సహా కొందరు రెవిన్యూ శాఖలో గల లంచగొండి అధికారులు ఆడుతున్న “ గుమ్మడికాయల దొంగ ఆటల “ వలె ప్రస్తుతం బాధితుని పక్షాన “ హై కోర్టు “ వద్దకు మరియు “ లోకయుక్తా “ మరియు “ ఎస్సీ కమిషన్ “ ముందుకు అతి త్వరలోనే దోషుల వలె బందిలవడానికి సిద్ధంగా ఉన్నట్లుగా తెలుస్తుంది. ఈ నేపథ్యంలో భాగంగానే రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ “ కొత్తపల్లి జవహర్ “ ను పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్చం అందించడం జరిగింది.(అతి త్వరలో కురిచేడులో కొందరు రెవిన్యూ సస్పెన్షన్ వేటు అనే ప్రత్యేక శీర్షికతో వీక్షకుల ముందుకు మీ “ సాక్ష్యం “ దినపత్రిక లో వీక్షించేందుకు సిద్ధమా..?)

# నేపాల్ నుంచి విశాఖ చేరుకున్న ప్రత్యేక విమానం

**విమానాశ్రయంలో స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు**

**రెండురోజులుగా వారిని రప్పించే ఏర్పాట్లలో లోకేశ్**

**మంత్రుల పనితీరును అభినందించిన సిఎం చంద్రబాబు**

విశాఖపట్టణం/అమరావతి, సెప్టెంబర్11(సాక్ష్యం): మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ వాసులు నేపాల్ నుంచి విశాఖ చేరుకున్నారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానంలో 145 మంది ఖాట్మండ్ విమానాశ్రయం నుంచి విశాఖ చేరుకున్నారు. వీరిలో ఉత్తరాంధ్రకు చెందిన వారు 105 మంది కాగా, ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలకు చెందిన 40 మంది ఉన్నారు. అనంతరం ప్రత్యేక విమానం విశాఖ నుంచి రేణిగుంట బయల్దేరింది. కూటమి ప్రభుత్వం ఏపీ వాసులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేసింది. ప్రత్యేక బస్సులు, కార్లలో గమ్యస్థానాలకు చేర్చనున్నారు. విశాఖ విమానాశ్రయంలో ఏపీ వాసులకు.. ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, అతిథి గజపతిరావు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, కోళ్ల లలిత కుమారి, కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పలువురు అధికారులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేశ్ పర్యవేక్షించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి సహచర మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్‌తో కలిసి అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగిన




ఏర్పాట్లు- చేయాలని లోకేశ్ ఆదేశించారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానం ఇప్పటికే కాఠ్‌మాండూ చేరుకుంది. ఆ విమానంలో అక్కడ చిక్కుకున్న వారు బయలుదేరారు. కూటమి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా విమానాశ్రయాలకు వెళ్లి రాష్ట్ర వాసులకు స్వాగతం పలకాలని మంత్రి లోకేశ్ సూచించారు. విశాఖ, తిరుపతి చేరుకున్న యాత్రికులను వారి స్వస్థలాలకు చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు అప్పగించారు. వాహనాలు, ఇతర సదుపాయాలను సమకూర్చాలని మంత్రి ఆదేశించారు.
ఇకపోతే నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలను రక్షించే పని విజయవంతంగా పూర్తయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వారిని.. వారి కుటుంబాలతో క్షేమంగా కలిపారని తెలిసి సంతోషంగా ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేశ్ నేతృత్వంలో మంత్రులు అనిత, దుర్గేష్‌లతో కూడిన బృందం ఆర్టీజీఎస్ కేంద్రంగా ఏపీ భవన్‌ను సమన్వయం చేస్తూ చేసిన కృషిని అభినందించారు. మన ప్రజలు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడటంలో వారి అవిశ్రాంత ప్రయత్నాలు, సత్వర స్పందన ప్రశంసనీయమన్నారు.

## ఏపీ లిక్కర్ స్కాంలోసిట్ ముమ్మర దర్యాప్తు

**జగన్ సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు**

అమరావతి,సెప్టెంబర్11(సాక్ష్యం): ఏపీ లిక్కర్ స్కాంలోసిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేపట్టారు. సునీల్ రెడ్డికి చెందిన పది కంపెనీల్లో సోదాలు జరుగుతున్నాయి. పది కంపెనీలకు గానూ ఐదు కార్యాలయాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంల్లోని ఐదు కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్-3 -స్నేహ హౌస్, బంజారాహిల్స్ - రోడ్ నెంబర్ - 2- సాగర్ సొసైటీ-, కాటేదాన్ - రాజేందర్ నగర్, ఖైరతాబాద్ - కమలాపురి కాలనీ - ఫేజ్ వన్‌లో ఉన్న కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. వాల్తేర్ రోడ్ - వెస్ట్ వింగ్ - విశాఖపట్నంలో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ - విశాఖపట్నంల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు సిట్ అధికారులు (ఃూఒః క్షౌ-ıస శ). హైదరాబాద్‌లోని 8 కంపెనీలకు గానూ 4 కార్యాలయాలు, విశాఖపట్నంలోని రెండు కంపెనీల్లో ఒక కార్యాలయం ఏర్పాటు- చేసుకున్నారు సునీల్ రెడ్డి. ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ స్మార్ట్ ఇన్‌ఫ్రా కాన్, గ్రీన్ -టె-క్ ఇంజనీరింగ్ సిస్టమ్స్, శేఖర్ ఫౌండేషన్, గ్రీన్ -టె-ల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ కార్ట్ మీడియా, వయోలేటా ఫర్నిచర్స్, గ్రీన్ స్మార్ట్, జెన్సీస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్, గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రెండింగ్ కంపెనీలు నిర్వహిస్తున్నారు సునీల్ రెడ్డి. ప్రైవేట్ లిమి-టె-డ్, రర, ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేస్తుండటంతో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయి.

## అటవీ అమరులకు నివాళి అర్పించిన అధికారులు

నంద్యాల,సెప్టెంబర్11(సాక్ష్యం): భారతదేశంలో ప్రతి ఏటా సెప్టెంబర్ 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారు. దేశంలోని అడవులు, వన్నె ప్రాణులను రక్షించడానికి తమ ప్రాణాలను త్యాగం చేశారు. పట్టణానికి సమీపాన పాత నగరవణంలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా డిఎఫ్ ఓ నాగమనేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా అటవీ అమరవీరులకు నివాళు లర్పించారు. డోన్ ఫారెస్ట్ రేంజర్ పి ప్రవీణ్ కుమార్ డోన్ డిఆర్ఓ రవీంద్రనాయక్, బనగానపల్లె డిఆర్ఓ పాణ్యం డిఆర్ఓ డోన్ ఫారెస్ట్ సిబ్బంది, నంద్యాల జిల్లాలోని అటవీశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో అటవీ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

## సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి

**ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన: టిజి భరత్**

అమరావతి,సెప్టెంబర్11(సాక్ష్యం): ఓ వైపు సంక్షేమంతో పాటు-.. మరోవైపు అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటికే పలు సంస్థలు ఏపీకి వస్తుండగా.. మరికొన్ని కంపెనీలు రాష్ట్రం వైపు చూస్తున్నాయి. అయితే, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని మంత్రి టిజి భరత్ అన్నారు.. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవని అన్నారు. గురువారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు ఇష్టానుసారం పంచుతున్నారు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందుకే వైసిపి నేతలు కుట్రతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డిటైల్డ్.. ప్రాజెక్ట్ రిపోర్ట్ ఉంటేనే.. ల్యాండ్ అలాట్ అవుతుందని స్పష్టం చేశారు. నిబంధనల తర్వాత సేల్ డీడ్ ఇస్తారు. ఇష్టారాజ్యంగా భూ కేటాయింపు జరగదని తెలిపారు. ఊరికే భూ కేటాయింపులు జరగవు. ఈ వ్యవహారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు అని టీ-జీ భరత్ సూచించారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక

కాకినాడ,సెప్టెంబర్11(సాక్ష్యం): పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు- పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. బుధవారం ఎస్కేవీటి డిగ్రీ కళాశాల రాజమండ్రి నందు జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 చెస్ క్రీడ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పందలపాక పాఠశాలకు చెందిన జి విమలశ్రీ, పి. లీల స్వాతి పదవ తరగతి విద్యార్థినిలు త్వరలో జరిగే ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యతోపాటు- క్రీడలలో కూడా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉన్నత స్థానానికి వెళ్లేలా ప్రోత్సహించడం జరుగుతుందని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కూడా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు యువ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్రస్థాయి పోటీ-లకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఎంపి-కై-న క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయుడు అభివృద్ధి కమిటీ- అధ్యక్షులు కోణాల సత్తిరాజు, ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరి రెడ్డి, తల్లిదండ్రుల కమిటీ- చైర్మన్ పంపన వీర సత్యనారాయణ, కళాశాల సీనియర్ ఉపాధ్యాయులు నాగబాబు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు నాయకులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## నంద్యాల జిల్లాలో భారీ వర్షం

**చిప్పగిరిలో నీట మునిగిన పంటలు**

నంద్యాల,సెప్టెంబర్11(సాక్ష్యం): నంద్యాల జిల్లాతో పాటు పట్టణంలో గత రాత్రి నుంచి భారీ వర్షం కురిసింది. అర్ధరాత్రి వరకు వర్షం దంచి కొట్టింది. చిప్పగిరిలో గురువారం భారీ వర్షం దంచి కొట్టింది. మండలంలో 68.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు- అధికారులు కూడా తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రాత్రి రెండు గంటల సమయంలో మండలంలోని పలు గ్రామాలలో భారీగా వర్షాలు కురిశాయి. మండలంలోని బెల్డోన గ్రామం పెట్రోల్ బంకు దగ్గర ఉన్న వాగు ఎన్నడూ లేనంతగా ఉధృతంగా పొంగి పొర్లింది. దీంతో శుక్రవారం ఉదయం వరకు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే సంగాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రం బయట ప్రాంతమంతా వరద నీరు నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడ్డారు. పొలాలలో సాగు పైరంతా కూడా వరద నీరుకు కొట్టుకుపోయినట్లు- పలు రైతులు తెలిపారు. కంది, పత్తి తదితర పంటలు వేసుకున్న రైతులందరూ వర్షం వల్ల పంటలు కుళ్ళిపోతాయని ఆవేదనకు గురవుతున్నారు. అలాగే అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రమునకు చుట్టూ ఎత్తుగా గ్రావెల్ వేయించి విద్యార్థులకు న్యాయం చేయాలని సంగాల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల కలెక్టర్ల బదిలీ

**పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ నియామకం**

అమరావతి,సెప్టెంబర్11(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మళ్లీ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా ప్రభాకర్‌రెడ్డి, విజయనగరం కలెక్టర్‌గా రామసుందర్‌రెడ్డి నియమితులయ్యారు. తూర్పుగోదావరి- కీర్తి చేకూరి, గుంటూరు- తమీమ్ అన్సారియా, పల్నాడు - కృతిక శుక్లా, బాపట్ల - వినోద్‌కుమార్, ప్రకాశం - రాజాబాబు, నెల్లూరు -హిమాంశు శుక్లా, అన్నమయ్య జిల్లా- నిషాంత్‌కుమార్, కర్నూలు- సిరి, సత్యసాయి జిల్లా- శ్యామ్ ప్రసాద్, అనంతపురం జిల్లా కలెక్టర్‌గా ఆనంద్ నియమితుల య్యారు. ఈసారి 12 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు సోమవారం అంటే.. ఆగస్టు 8వ తేదీన రాష్ట్రంలోని 11 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మూడ్రోజుల వ్యవధిలోనే మరోమారు ఐఏఎస్ అధికారులను బదిలీ చేయడం గమనార్హం. అయితే ఈసారి ఈ బదిలీ ప్రక్రియలో పలు జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది.

# లిక్కర్ స్కామ్‌లో జగన్ 3వేల కోట్ల దోపిడీ

**మద్యనిషేధం పేరుతో 30వేల మహిళల తాళ్లు తెంచారు**

**కాకాణి అక్రమాలు, భూ దందాలు బయట పెడతా**

**విలేకర్ల సమావేశంలో సోమిరెడ్డి హెచ్చరిక**

నెల్లూరు,సెప్టెంబర్11(సాక్ష్యం): ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో జగన్ అండ్ కో రూ.3 వేల కోట్లు- దోచుకున్నారని మాజీమంత్రి, సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.
వైసీపీ హయాంలో మద్య నిషేధం అని చెప్పి 30వేల మంది మహిళల తాళ్లు తెంచిన ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. గురువారం నెల్లూరులో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి టీడీపీని, తనను తిట్టందే తిన్నది అరగదని... తిన్నది అరగక ఆపరేషన్ చేయించుకున్నది కాకణినేనని ఎద్దేవా చేశారు. కాకాణి, రామిరెడ్డిపై ఎనిమిది కేసులు ఉన్నాయని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత కాకాణికి లేదని మండిపడ్డారు.
కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభను ప్రజలు విజయవంతం చేశారని చెప్పుకొచ్చారు. నెల్లూరులో సాగరమాల నేషనల్ హైవే రోడ్డు పనులు అద్భుతంగా జరుగుతున్నాయని వివరించారు. ఏఎంఆర్, మేకపాటి కుటుంబ సభ్యులు నిజాయితీగా



పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రావెల్, ఇసుకకు వారు డబ్బులు కట్టి తోలుకుంటు-న్నారని స్పష్టం చేశారు. ఆ నిర్మాణ పనులను వైసీపీకి చెందిన వ్యక్తులే చేస్తున్నారని క్లారిటీ- ఇచ్చారు. కాకాణికి సిగ్గు, శరం లేదని విమర్శించారు. త్వరలో కాకణి చేసిన భూ దోపిడీని ఆధారాలతో సహా బయట పెడుతానని హెచ్చరించారు కాకాణివి అన్ని నిరాధార ఆరోపణలే. ఆయన చేసిన అవినీతి, అన్యాయాల నుంచి తప్పించుకోలేడు. కాకాణికి అవినీతి, అక్రమాలు, దోపిడీలు చేసిన దాంట్లో పీహెచ్‌డీ చేసిన అనుభవం ఉంది. 204 రోజులు తప్పించుకొని తిరిగి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తిని జగన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడుగా చేశాడు. కాకణికి దోపిడీలో పీహెచ్‌డీ క్రింద డాక్టరేట్ ఇవ్వాలి. పుచ్చలపల్లి, నల్లపురెడ్డి, నేదురుమల్లి, బెజవాడ లాంటి వాళ్లు ఏలిన నెల్లూరు జిల్లాలో.. కాకాణి లాంటి వారిని జిల్లాలో చూడాల్సి వస్తోంది. మేము అధికారంలోకి వస్తే అని కాకాణి బెదిరిస్తున్నాడు.. మేము భయపడం. కోర్టు ఆర్డర్‌ను కాకణి లెక్క చెయడం లేదని.. ఆయన బెయిలును రద్దు చేయాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## కాకినాడ మత్స్యకారులకు విముక్తి

**శ్రీలంక జైలు నుంచి నలుగురు విడుదల**

కాకినాడ,సెప్టెంబర్11(సాక్ష్యం): నావిగేషన్ వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా పొరపాటున శ్రీలంక సముద్ర జలాల్లోకి ప్రవేశించి, అక్కడి జైల్లో ఉన్న కాకినాడ మత్స్యకారులు ఎట్టకేలకు విడుదలయ్యారు. ఆగస్టు 4న కాకినాడలోని జగన్నాధపురం ప్రాంతానికి చెందిన బ్రహ్మానందం సహా మరో ముగ్గురు మత్స్యకారులను అక్రమంగా తమ సముద్ర జలాల్లోకి ప్రవేశించారన్న కారణంతో శ్రీలంక కోస్ట్‌గార్డ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని జాఫ్నా జైల్లో నిర్బంధించారు. కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్.. శ్రీలంకలోని భారత కాన్సుల్ జనరల్ అధికారి సాయి మురళితో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఎప్పటికప్పుడు దిల్లీలోని విదేశాంగశాఖ అధికారులను సంప్రదించి మత్స్యకారుల విడుదలకు చర్యలు తీసుకోవాలని ఒత్తిడి తీసుకొచ్చారు. శ్రీలంకలోని భారత దౌత్య అధికారులు విస్తృత సంప్రదింపులు జరిపి, మత్స్యకారుల తరఫున న్యాయపోరాటం చేసి వారిని విడిపించారు. గురువారం నలుగురు మత్స్యకారులను విడుదల చేసి వారి బోట్లను అప్పగించారు. భారత్ సరిహద్దులో లాంఛనాలు పూర్తయిన తర్వాత బోట్లలో సముద్రమార్గంలో మత్స్యకారులు మరో రెండు రోజుల్లో కాకినాడ చేరుకోనున్నారు.

## సీతారం ఏచూరి ప్రథమ వర్ధంతి

**కాకినాడలో రక్తదాన శిబిరం**

కాకినాడ,సెప్టెంబర్11(సాక్ష్యం): సిపిఎం అగ్రనేత దివంగత సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం కాకినాడ సుందరయ్య భవన్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. సిపిఎం నగర కమిటీ- సభ్యులు దుంపల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని కె. సత్తిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మన కాకినాడ వాసి కావడం గర్వకారణమన్నారు. సీతారాం ఏచూరి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగిన మార్క్సిస్టు నేత అని కొనియాడారు. కాకినాడ నగరం లో తోలుబొమ్మలాట కళాకారుల ఉత్సవం నిర్వహణలో, గాంధీభవన్ లో లైబ్రరీ నిర్మాణంలో ఆయన పాత్ర ఉందన్నారు. కాకినాడ సుందరయ్య భవన్ ని కూడా ఆయనే ప్రారంభించారని తెలిపారు. ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం కవిసమ్మేళనం , గురువారం రక్తదాన శిబిరం, శుక్రవారం బాలాజీ చెరువు సెంటర్ లో కళాప్రదర్శనలు ఏర్పాటు- చేసామన్నారు. సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమాలు పోరాటాలతో పాటు- సేవా సహాయ కార్యక్రమాల్లో కూడా సిపిఎం కార్యకర్తలు ముందుంటారని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, మలక వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, సిహెచ్. సతీష్, సిహెచ్. రాజ్ కుమార్, సిహెచ్. రమణి, ఆర్. వెంకటలక్ష్మి, జి. భూలక్ష్మీ, పి. సూర్య, సి. వెంకట్రావు, రామకృష్ణ లతో పాటు- పలువురు కార్మికులు రక్తదానం చేశారు. కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా. కామరాజు బృందం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ- సభ్యులు ఎం. రాజశేఖర్ తో పాటు- కె. వీరబాబు, యు. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తగదు

**రంగరాయ కాలేజీ వద్ద ఎస్ఎఫ్ఐ ధర్నా**

కాకినాడ,సెప్టెంబర్11(సాక్ష్యం): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కమిటీ- ఆధ్వర్యంలో భానుగుడి, రంగరాయ మెడికల్ కళాశాల వద్ద ధర్నా చేపట్టారు. ప్రభుత్వ వైద్య కాలేజీలను ప్రైవేటీకరణ చేయొద్దని నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి. శ్రీకాంత్, ఎం.గంగా సూరిబాబు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో వైద్య విద్యను ప్రైవేటకరణ చేయడం కోసం తీసుకున్న నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లను తీసుకుని వస్తే నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించి, నేడు అధికారంలోకి వచ్చాక 100 శాతం సీట్లను 10 కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వ కాలేజీల్ని ప్రైవేటు-పరం చేయడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు తమ కలల కన్న వైద్య విద్యను చదివేటు-వంటి పరిస్థితి కనుమరుగవుతుందని విమర్శించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యను ప్రైవేటు- విద్యాసంస్థల్లో చదవాలంటే లక్షలకొద్దీ డబ్బులుని కట్టాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో గత ప్రభుత్వ విధానాల వల్లే ఈ సంవత్సరం ప్రభుత్వ కాలేజీలో సెల్ఫ్ ఫైనాన్స్ గ్రూపులో కాలేజీల్లో సీట్లు- వచ్చిన విద్యార్థులు సుమారు 13 లక్షల 20 వేల రూపాయలు సంవత్సరానికి ఫీజు కట్టాల్సిన పరిస్థితి వస్తుందని, అదే ప్రభుత్వ కాలేజీ ప్రభుత్వం ఆధీనంలో ఉంటే కేవలం సుమారు 15 వేల రూపాయలతో సంవత్సరానికి వైద్య విద్యను అభ్యసించవచ్చని, ఇటు-వంటి ప్రభుత్వ వైద్య కళాశాలను నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీ-కరణ చేయడం దుర్మార్గమన్నారు. పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించి,పేద ప్రజానీకానికి ఉచితంగా వైద్యం అందించాలని అనుకుని వచ్చేటు-వంటి విద్యార్థులకు ప్రభుత్వం విధానాల వల్ల వారి ఆశయాలు, వారి కలలు అడియాసలవుతున్నాయని విమర్శించారు. పేద ప్రజలకు భవిష్యత్తులో వైద్య విద్య అందకుండా ఉండేటు-వంటి పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య కాలేజీల్ని ప్రైవేటు-పరం చేయడం కాకుండా మరిన్ని ప్రభుత్వ వైద్య కాలేజీలను ఏర్పాటు- చేయడం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కాలేజీల్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని, వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో భరోసాను కల్పించాలని, ప్రభుత్వ రంగాన్ని ప్రభుత్వ వైద్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

## రాజరాజేశ్వరి పేటలో ప్రత్యేక వైద్య బృందం

**డయేరాయి ప్రబలడంతో కలెక్టర్ చర్యలు**

విజయవాడ,సెప్టెంబర్11(సాక్ష్యం): విజయవాడలోని రాజరాజేశ్వరిపేటలో ప్రబలుతున్న డయేరియా కేసుల నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ పలు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం 41 మందికి చికిత్స అందిస్తున్నామని, అందరి పరిస్థితి నిలకడగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. చికిత్స తీసుకొని ఆరోగ్యం మెరుగుపడటంతో ఇప్పటి వరకు 22 మంది డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. ప్రత్యేక వైద్యాధికారులతో ఆర్ఆర్ పేటలో వైద్య శిబిరంను ఏర్పాటు- చేశామని తెలిపారు. ముందు జాగ్రత్తగా కుళాయి నీటి సరఫరా ఆపేసి 15 ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. డయేరియా కేసులపై కలెక్టర్ కార్యాలయంలో 91549 70454తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశామని ప్రకటించారు. పరిస్థితి చక్కదిద్దేందుకు, సమన్వయానికి రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. ప్రత్యేక బృందాలు ఆర్ఆర్ పేటలో ప్రతి ఇంటినీ పర్యవేక్షిస్తున్నాయన్నారు.

# యూరియా పంపిణీపై వైకాపా అసత్య ప్రచారం

**మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు**

**వైకాపాకు కాలం చెల్లిందన్న మంత్రులు**

అమరావతి,సెప్టెంబర్11(సాక్ష్యం): యూరియా పంపిణీపై వైకాపా నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కావాలనే అసత్యాలు ప్రచారం చేస్తూ రైతుల్లో గందరగోళం సృష్టిస్తున్నారని అన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా పంపిణీలో అవినీతి జరిగిందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. రూ.250 కోట్ల అవినీతి జరిగిందని అసత్యాలు చెబుతున్నారు. రూ.300 బస్తాను.. రూ.500కు విక్రయిస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో యూరియా బస్తాపై అదనంగా ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. గుడిపల్లెలో యూరియా పంపిణీలో సమస్య ఉందని రాశారు. గుడిపల్లెకు వెళ్దాం.. రైతులనే అడుగుదాం.





ప్రస్తుతం ఎక్కడా యూరియా పంపిణీలో సమస్య లేదని అచ్చెన్నాయుడు వివరించారు. ఇదిలావుంటే 'సూపర్ 6.. సూపర్ హిట్' సభకు ప్రజలు పెద్దఎత్తున మద్దతు పలికారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అనంతపురం సభతో వైకాపా దుకాణం మూతపడినట్లే అని చెప్పారు. ప్రజల స్పందన చూసి జగన్‌కు అసహనం పెరిగిపోయిందని విమర్శించారు. ప్రజలు బుద్ధి చెప్పినా తన సైకోయిజం మారలేదని జగన్ నిరూపించారు. ఆయన మళ్లీ అధికారంలోకి రావడం కల్లే. యూరియా కొరతపై రైతు పోరు అంటూ వైకాపా హడావిడి చేసింది. ఆ పార్టీ ఐదేళ్ల పాలనలో ఒక్క పనీ చేయలేదు.. ఎవరైనా చేసినా ఓర్వలేదు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోపిడీ చేయాలన్నదే జగన్ లక్ష్యం. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించాలన్నదే చంద్రబాబు ధ్యేయం. ఇద్దరి నాయకుల మధ్య తేడా ప్రజలకు బాగా తెలుసని గొట్టిపాటి రవికుమార్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా డకౌట్ ఖాయమని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. రాష్ట్రంలో వైకాపాకు భవిష్యత్ లేదని జగన్‌కు అర్థమైందన్నారు. బుధవారం జగన్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన అసహనం బయటపడిందని చెప్పారు. ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం. నవరత్నాల్లో ఒక్క రత్నమైనా జగన్ కోతల్లేకుండా అమలు చేశారా?ఆయనకు క్విడ్ ప్రోకో తప్ప పీపీపీ అంటే కనీసం అర్థం తెలుసా?మెడికల్ కాలేజీ టెండర్లలో పాల్గొనవద్దని బెదిరిస్తారా?ప్రజల కోసమే పీపీపీ మోడ్‌లో మెడికల్ కాలేజీల నిర్మాణం జరుగుతాయి. జగన్ వైఖరి నచ్చకే ప్రజలు వైకాపాను పాతాళంలోకి నెట్టారని డీబీవీ స్వామి అన్నారు.

## నంద్యాలలో సిసి రోడ్డును ప్రారంభించిన మంత్రి ఫరూక్

**సకాలంలో పూర్తి చేసిన కాంట్రాక్టర్‌కు అభినందనలు**

నంద్యాల,సెప్టెంబర్11(సాక్ష్యం): నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో రూ.1.40 కోట్ల వ్యయంతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డును రాష్ట్ర న్యాయ శాఖ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లాంచనంగా



ప్రారంభించారు. గురువారం నంద్యాలలోని పద్మావతి నగర్ స్పోర్ట్స్ స్టేడియం వద్ద నుండి పద్మావతి నగర్ ఆర్చి వరకు నిర్మించిన సి సి రోడ్డును మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఆర్డిఓ విశ్వనాథ్ లతో కలిసి రాష్ట్ర మంత్రి ఫరూక్ ప్రరాభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఇంత నాణ్యతగా సిసి రోడ్డును నిర్మించడం పివివి గ్రూప్ చైర్మన్ కాంట్రాక్టర్ పబ్బతి వేణు గోపాల్ అభినందనీయమన్నారు. అనంతరం పబ్బతి వేణుగోపాల్ ను మంత్రి ఫరూక్, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పబ్బతి వేణుగోపాల్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో సహకరించిన షాపు యజమానులు, మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. పట్టణ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈ గురప్ప యాదవ్ ,డి ఇ లు నాగభూషణ్ రెడ్డి, పవన్, రసూల్ ఏఈ హిమబిందు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ నరహరి విశ్వనాథరెడ్డి అజయ్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార, వ్యవసాయ శాఖ సమన్వయంతో సహకార సంఘాల ద్వారా ఎరువుల పంపిణీ

– జిల్లాలో యూరియా కొరత ఉందని కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దు – జిల్లా సహకార శాఖ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్)** కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, లతో కలిసి జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి ఒక్క రైతుకు యూరియా అందించడం కోసం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,వ్యవసాయ, సహకార, అన్ని విభాగాలతో జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని (18) మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించి ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిశీలిస్తూ నివేదికలు కోరుచూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా రైతులను కలుస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ ఉన్నారని, ప్రస్తుతం అందిస్తున్న యూరియా వచ్చే యూరియా వివరాలను క్లస్టర్ల వారిగా రైతులకు సమాచారం అందిస్తూ ఉన్నారని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. జిల్లాలో (44) యూరియా అమ్మకాల కేంద్రాలు , (20) రైతు వేదికల ద్వారా మొత్తం (64) కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మరో (10) కేంద్రాల నిర్వహణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అందులో ఇప్పటికే రెండు కేంద్రాలకు లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి 2500 ఎకరాలకు ఒక ఎరువుల అమ్మకాల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం ఆరు గంటలకే అమ్మకాలను కొనసాగించడం జరుగుతుందని,గతంలో ఎరువుల సరఫరా పంపిణీ సంఘం యొక్క ముఖ్య కేంద్రాలలో మాత్రమే పంపిణీ చేయబడేదనీ, అందువల్ల రైతులు అనేక ఇబ్బందికరమైన పరిస్థితి ఉండేదనీ ఈ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ గారు, సేల్స్ పాయింట్ల వికేంద్రీకరణ వలన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, అదనంగా ఎరువుల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయమని ఆదేశించడం వలన (64) కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం ద్వారా రైతుల సమయము వృధా కాకుండా ఉంటుందని అందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 27 వేల 347 మెట్రిక్ టన్నుల యూరియా సహకార సంఘాల ద్వారా సరఫరా చేయడం జరిగిందన్నారు. రైతులు భవిష్యత్తులో యూరియా దొరకదనే అసత్య ప్రచారాలను నమ్మి అవసరానికి మించి గృహాలలో యూరియాను నిలువల ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని, రైతుల అవసరానికి అనుగుణంగా యూరియా సరఫరా చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఎం.విజయనిర్మల మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు మూడు లక్షల 70 వేల ఎకరాలలో పంట సాగు చేయడం జరిగిందని, మొత్తం నాలుగు లక్షల 20వేల ఎకరాల పంట ఈ ఖరీఫ్ కాలంలో సాగు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 27. వేల 347 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ నిత్య పర్యవేక్షణలో రైతులకు (44) సొసైటీలకు అనుసంధానంగా తాత్కాలికంగా విక్రయ కేంద్రాలుగా (20) రైతు వేదికలను ఏర్పాటు చేసి రైతులకు వారి వారి గ్రామాలలోనే యూరియాను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. అందువలన రైతులు ఎక్కువ దూరం ప్రయాణం చేయకుండా సమయం వృధా చేయకుండా వారి వారి గ్రామాలకే యూరియా సరఫరా చేయడం వలన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రతినిత్యం జిల్లాలోని సీనియర్ అధికారులను, ప్రత్యేక అధికారులుగా నియమించి వారితో పాటు తహసిల్దార్లు ,ఎంపీడీవోలు, సహకార శాఖ, అన్ని విభాగాల ను సమన్వయపరిచి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని తెలిపారు. సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆధ్వర్యంలో రైతులకు రక్షణ కల్పించడం కోసం సంబంధిత కేంద్రాల కేంద్రాల వద్ద తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతు భరోసా పోర్టల్ లో ఉ న్నటువంటి వివరాల ప్రకారం రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రైతులు తమ యొక్క పాస్ బుక్ ఆధార్ కార్డు, జిరాక్స్ ప్రతులను తీసుకొని కేంద్రానికి రావాల్సిందిగా కోరారు. కావున జిల్లాలోని రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని నిరంతరం యూరియా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని ఆమె తెలిపారు. కలెక్టర్ హైదరాబాదులోని ప్రధాన కార్యాలయం తో నిత్యం అందుబాటులో ఉంటూ జిల్లాకు అధిక యూరియా కోటా కోసం కృషి చేస్తూ అందుకు అనుగుణంగా పనిచేస్తున్నారని ఆమె అన్నారు.

### ఓయూ ఎన్జీవోస్ అసోసియేషన్

## ఎన్నికల్లో నామినేషన్ వేసిన అబ్దుల్ ఖదీర్ ఖాన్



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 11 (సాక్ష్యం):** ఉస్మానియా యూనివర్సిటీ ఎన్జీవోస్ అసోసియేషన్, టెక్నికల్ స్టాఫ్ ఎంప్లాయిస్, ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అబ్దుల్ ఖదీర్ ఖాన్ ప్యానెల్ నామినేషన్ దాఖలు చేసింది. ఈ ప్యానల్ తరఫున అధ్యక్షుడిగా అబ్దుల్ ఖదీర్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా బి. వెంకటేష్, ఉపాధ్యక్షులుగా సుధీర్ కుమార్, యాదగిరి, కార్యదర్శులుగా సుధాకర్, వసీమ్ అహ్మద్, నర్సింహ, కోశాధికారిగా నర్సింగ్ రావులు పోటీపడుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడేళ్లుగా వర్సిటీలో ఉద్యోగుల హక్కులు కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైస్ చాన్స్ లర్లు మారినా భవిష్యత్తు మరింత అంధకారంలోకి పోతోందని వాపోయారు. సీపీఎస్ అమలుకు నోచుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోలు సైతం ఓయూలో అమలుకావడం లేదని దుయ్యబట్టారు. ఉద్యోగులకు న్యాయపరంగా రావాల్సిన హక్కులు నియంతృత్వ పాలనలో కోల్పోతున్నారని అన్నారు. ఉద్యోగుల ప్రమోషన్లలో కూడా అవకతవకలు జరిగాయని మండిపడ్డారు. ఓయూలో ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పేందుకు, ఉద్యోగుల హక్కుల కోసం పోరాడేందుకు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడకండి

– మరిపెడ మండల ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 11సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండల ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్ రెడ్డి, ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, తహసిల్దార్ క్రిష్ణవేణి, ఏవో వీరాసింగ్, తదితరులతో కలిసి సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్న యూరియా కార్యక్రమాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా చాపల యాదగిరి రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో యూరియా సరఫరాకు సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయుటకు పకడ్బందీ చర్యలు తీసుకొని ప్రతి ఒక రైతుకు యూనియన్ అందించడం జరుగుతుందని మరిపెడ క్లస్టర్ కు సంబంధించి రైతుల వివరాలు సేకరించి అందుకు అనుగుణంగా యూరియాను పంపిణీ చేస్తున్నామని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, అబ్బాయి పాలెం, తాళ్ల ఊకళ్ళు, వెంకంపాడు, ఎల్లంపేట, ఉల్లేపల్లి, తదితర గ్రామాల సొసైటీలకు పంపిణీ చేయడం జరిగిందని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని యూరియా కావలసినంత ప్రభుత్వము నుండి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే, మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, రైతుల వివరాల ఆధారంగా వ్యవసాయ శాఖ అధికారులు సహకార శాఖ అధికారులు పకడ్బందీ ప్రణాళికలతో ప్రతి ఒక రైతుకు యూరియా అందెందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారన్నారు, రోజువారి వచ్చే యూరియా వివరాలు సమాచారం రైతులకు అందిస్తూ ఎలాంటి ఇబ్బందికర పరిస్తితులు లేకుండా చర్యలు తీసుకున్నాం జరుగుతుందని, కేంద్రాలలో త్రాగునీరు టెంటు, చైర్స్, సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు, యూరియా తీసుకుంటున్న రైతు యొక్క అభిప్రాయాలను సేకరించి అందుకు అనుగుణంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాసంస్థలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా

– అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్)** జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల విద్యాసంస్థలకు నాణ్యమైన సన్న బియ్యం మాత్రమే సరఫరా అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల సంస్థ డిఎం జగన్ తో కలిసి అన్ని సంక్షేమ గురుకుల విద్యాసంస్థల డీసీవోలతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల విద్యాసంస్థలకు నాణ్యమైన సన్న బియ్యం మాత్రమే సరఫరా అయ్యేలా చూడాలని ఆదేశించారు. నాణ్యతలేని బియ్యం వస్తే వాటిని వెంటనే వెనక్కి పంపించేయాలని సంక్షేమ గురుకులాల అధికారులకు సూచించారు. ఈ విషయంపై ఆయా వసతి గృహాల ఇన్చార్జిలకు గట్టిగా సూచించాలని తెలియజేశారు. బియ్యం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే గురుకులాల ఇన్చార్జులు, డీసీవో లు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలేని బియ్యాన్ని విద్యార్థులకు పెట్టడానికి వీలు లేదని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా మైనారిటీ అధికారి అఫ్జలుద్దీన్, డీసీజీవో శుభ లక్ష్మి, డిసిఒలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మరిపెడ మండలంలో అక్రమ నల్ల బెల్లం

## గంజాయి నిషేధిత అంబర్ గుటక పూర్తిగా నియంత్రించాలి

– మరిపెడ ఎస్సైకి పలు అక్రమ వ్యాపారాల సిపిఐ పార్టీ తరఫున మెమోరండం – సిపిఐ మరిపెడ మండలం కార్యదర్శి మారగాని బాలకృష్ణ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని 49 గ్రామపంచాయతీలు ఆవాసం తండాలలో మరిపెడ మున్సిపాలిటీలో నల్ల బెల్లం వ్యాపారం గంజాయి నిషేధిత అంబర్, గుటక పలు అక్రమ వ్యాపారాలు జోరుగా కొనసాగుతున్నందువలన దీనిపై మరిపెడ ఎస్సై గారు పోలీస్ సిబ్బంది నిఘా ఉంచి పూర్తిగా అక్రమ వ్యాపారాలను నివారించాలని అదేవిధంగా యువతను వారి యొక్క ఉజ్వల భవిష్యత్తును చెడు వ్యసనాలకు బానిసై వారి యొక్క జీవితాలను మధ్యలోనే కోల్పోవడం జరుగుతుంది ఈ వ్యాపారాలు చేస్తున్న కొంతమంది వ్యక్తులు ఈ ప్రాంతం వారే కాబట్టి వారిపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రజల భవిష్యత్తు కోసం మరిపెడ మండల అభివృద్ధి కోసం యువత భవిష్యత్తు కోసం పలు అక్రమ వ్యాపారాలను చేసే వ్యక్తుల పైతక్షణమే పిడి యాక్ట్ నమోదు చేసి భవిష్యత్తులో ఇలాంటి వ్యాపారాలు మరిపెడ లో పూర్తిగా నివారించాలని సిపిఐ మరిపెడ మండల సమితి తరఫున పలు డిమాండ్లతో కూడుకున్న వినప త్రాన్ని మరిపెడ ఎస్సై 2 కోటేశ్వరరావు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నీలి కుర్తి గ్రామ పార్టీ కార్యదర్శి అనపర్తి సత్యం మరిపెడ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న,యుగేందర్, బ్రహ్మాచారి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తే ఎవరూ పట్టించుకోరా..?

– వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలకు గొప్ప చరిత్ర ఉంది

– ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి – డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్





**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్)** వనపర్తి గురించి చెప్పగానే ముందుగా గుర్తుకువచ్చేది పాలిటెక్నిక్ కళాశాల అని దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభించినటువంటి గొప్ప చరిత్ర పాలిటెక్నిక్ కళాశాలకు ఉందని అలాంటి పాలిటెక్నిక్ కళాశాల ముందు కళాశాలకు చెందిన బారికేడ్లను ధ్వంసం చేస్తే పట్టించుకునేవారే లేరా ఎక్కడపోతుంది సమాజమని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు. గురువారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ముందు ధ్వంసమైన ప్రభుత్వ ఆస్తిని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాయక చవితికి ముందు పోలీసులు తమ పర్మిషన్ తీసుకొని విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని అనేక వేదికల ద్వారా చెప్పారన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ముందు వినాయకుడిని ఏర్పాటు చేశారు. కాని పెద్ద వాహనాలు వస్తే లోపలికి వెళ్లకుండా కళాశాల యాజమాన్యం బారికేడ్ల మాదిరిగా చిన్న చిన్న రాడ్లను ఏర్పాటు చేశారని, వినాయకుడిని ఏర్పాటు చేసిన తర్వాత నిర్వాహకులు అక్కడున్న ఆ రాడ్లను ధ్వంసం చేశారన్నారు. వారికి వినాయకుడిని ఏర్పాటు చేయడానికి పోలీసులు కాని, మున్సిపల్ శాఖ కాని పర్మిషన్ ఇచ్చిందా? ఈరోజు ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తే ప్రభుత్వం యంత్రాంగం, పోలీసుశాఖ, మున్సిపల్ శాఖలు చూస్తూ ఎలా ఉన్నాయి? బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు? గతంలో ఓ రైతు గురించి పెబ్బేరులో పోరాటం చేయడానికి వెళ్తే మీ పోలీసులు నాపై కేసు నమోదు చేశారు. మరీ ఇక్కడ ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తే మీరేంచేస్తున్నారు? ప్రజాస్వామ్యం ఎటుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల ముందు చెత్త వేయరాదు అని పెద్ద బోర్డు పెట్టారు. ఇక్కడ ప్రభుత్వ ఆస్తి ధ్వంసం అయితే మున్సిపల్ అధికారులు ఎక్కడున్నారు? కమిషనర్ ఏం చేస్తున్నట్లు? ధ్వంసం చేసిన దొంగలకు వత్తాసు పలుకుతున్నరా? వెంటనే దీని కారకులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. తక్షణమే అక్కడ బారికేడ్లను ఏర్పాటు చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ తరఫున డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీని కలిసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, శ్రీరంగపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్,నాగరాజు, నరేందర్ సాగర్, యశ్వంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో గ్రౌండింగ్ చేయించే ప్రక్రియను వేగవంతం చేయాలి

– సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలి

– సంక్షేమ గురుకుల విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీలు చేయాలి – ఎంపీడీవోలతో వెబ్ ఎక్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్)** ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంకా నిర్మాణాలు మొదలు పెట్టని లబ్ధిదారులతో గ్రౌండింగ్ చేయించే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సీజనల్ వ్యాధులు, ఇందిరమ్మ ఇండ్లు సహా తదితరాంశాలపై కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి ఎంపీడీవోలతో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంకా నిర్మాణాలు మొదలు పెట్టని లబ్ధిదారులతో గ్రౌండింగ్ చేయించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మున్సిపాలిటీలలో చాలా నెమ్మదిగా గ్రౌండింగ్ సాగుతోందని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వార్డ్ ఆఫీసర్లతో లబ్ధిదారులందరినీ పిలిపించి గ్రౌండ్ చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ఎంపీడీవోలు ఏపీఎంలతో సమన్వయం చేసుకొని లబ్ధిదారులకు స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు ఇప్పించే సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మున్సిపాలిటీలు, గ్రామాల్లో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించాలని ఆదేశించారు. ఇటీవల డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించి తెలియజేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీలో గ్రామాల్లో తాగునీటి ట్యాంకులు వారానికి ఒకసారి లేదా పది రోజులకు ఒకసారి శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్యాంకులకు సంబంధించి క్లీనింగ్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ఎంపీడీవోలు అందరూ తమ పరిధిలోని సంక్షేమ గురుకుల విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీలు చేయాలని, అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయా విద్యా సంస్థల్లో నీరు నిల్వ ఉండే ఆస్కారం లేకుండా, అదేవిధంగా పిచ్చి గడ్డిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, హౌసింగ్ డిఈ విఠోబా, డి డబ్ల్యు ఓ సుధారాణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడవులు వన్య ప్రాణుల సంరక్షణ

– జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్)** అడవులు, వన్య ప్రాణుల సంరక్షణలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులు, సిబ్బంది త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లో డి.ఎఫ్.ఓ కార్యాలయ ఆవరణలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. కార్యాలయం ఆవరణలో అటవీ అమరుల స్తూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి విధి నిర్వహణలో అమరువీరులైన అటవీ సిబ్బందికి నివాళులర్పించారు. అటవీ శాఖ అధికారులు, సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి ఏడాది సెప్టెంబర్ 11న దేశవ్యాప్తంగా అటవీ అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. అటవీ సంరక్షణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అటవీ అమరుల స్తూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు. అటవీ సంపద రక్షణ లో ప్రాణాలు కోల్పోయిన అటవీ అమరులను స్మరించుకొని ప్రతి ఒక్కరు పర్యావరణ రక్షణ కు పాటు పడాలని అన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్త దాతలకు కలెక్టర్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా మధుసూదన్ రెడ్డి, డి.ఎఫ్.ఓ సత్యనారాయణ, ఫ్లయింగ్ స్క్వాడ్ డి.ఎఫ్.ఓ గణేష్, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## క్విజ్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం





కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ జిల్లా స్థాయి క్విజ్ కాంపిటీషన్ లో భాగంగా మండల స్థాయి గణితం, సామాన్య శాస్త్రాలపై క్విజ్ కాంపిటీషన్ హై స్కూల్ స్థాయి ,ప్రైమరీ స్థాయి క్విజ్ పోటీలు ఎంఆర్‌సిలో నిర్వహించడం జరిగిందని ఎంఈఓ ఆంధ్రయ్య తెలిపారు. ఈ పోటీలలో హై స్కూల్ స్థాయిలో మధుప్రియ, చౌటుపల్లి మొదటి బహుమతి ద్వితీయ బహుమతి శ్రీలస్య కమ్మర్ పల్లి, అబియాను, కోనసముందర్ ప్రైమరీ స్థాయిలో మొదటి బహుమతి జి.మహావీర్ కోనసుందర్ ద్వితీయ బహుమతి జి. సాధ్య శ్రీ, హసకొత్తూరు గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మధుపాల్ అర్ పి లు శంకర్ గౌడ్, పసుపుల ప్రసాద్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బహుమతిల ప్రదానం







కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) హిందూ ధర్మ పరిరక్షణ సమితి కమ్మర్ పల్లి ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా ఊరేగింపు నిర్వహించి మట్టి గణపతులతో మంగళహారతులతో నిర్వహించిన వినాయక మండపాలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు మరియు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 25 వినాయక మండపాల నిర్వాహకులను సన్మానం చేయడం జరిగింది. పాటి హనుమాన్ హనుమాన్ బృందం మెమొంటోలు ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి మాదిగ యూత్, రెండవ బహుమతి గ్లోబల్ యూత్, మూడవ బహుమతి పద్మశాలి సంఘం, స్పెషల్ జ్యూరీ చత్రపతి చత్రపతి యూత్ ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ ఐ అనిల్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం కమ్మర్ పల్లి గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా భజనలతో మంగళహారతులతో భక్తి పాటలతో డి జె శబ్దాలు లేకుండా వినాయక ఊరేగింపు నిర్వహించడం బ్రహ్మాండంగా ఉంది. యువత చెడు ధోరణి వెళ్లకుండా భజనలతో వెళ్లిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమానికి బహుమతులు డొనేట్ చేసినవారు డాకూరి ఉదయ్ కి హిందూ ధర్మ పరిరక్షణ సమితి కార్యవర్గ సభ్యులు దొంతుల రమణయ్య, ఉట్నూర్ రాజశేఖర్, భోగ రామస్వామి, అమెడ నరేందర్,ఆమెటి శంకర్, అజయ్ , అడిచర్ల రవీందర్,ధాత్రిక రాజ్ కుమార్, ఉట్నూర్ ధోని మరియు యువకులు, మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## యువతకు ఆర్థిక విద్యపై అవగాహన




మోర్తాడ్ సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువతకు ఆర్థిక విద్య అవగాహన కల్పించుటకు వర్క్ షాప్ సర్టిఫికెట్ ప్రోగ్రాం ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ పెద్దన్న ప్రారంభించారు. పెట్టుబడులు ఎలా ఆర్థిక వృత్తి లాభాలు ఎలా సాధించాలి అనే అంశం పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సందేహాలను నివృత్తి చేశారు షేర్ మార్కెట్ ఆదాయ వ్యాయాయాల రేట్ల పై కుల కుషంగా తెలిపారు. రెండు రోజులపాటు ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్ శీర్షిక ను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీ ముంబై వారి రూపకల్పనతో కుటాక్షకోటి లిమిటెడ్ సౌజన్యంతో ఐక్యూఐసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం భూపతి డాక్టర్ ఏ బాలచంద్రం డాక్టర్ యు దశరథ్ ఎం అవంతి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనసముందర్ పీఏసీఎస్‌లో యూరియా కొరత.. రైతుల ఆవేదన



కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) కమ్మర్‌పల్లి మండలం కోనసముందర్ లోని ప్రాథమిక సహకార సంఘంలో యూరియ ఎరువుల కొరత వాళ్ళ రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. వరి పంటకు రెండో దశలో పిచికారీ చేసే సమయంలో ఒక్కో రైతుకు కేవలం ఒకటే యూరియా సంచి అందించడం వల్ల సరిపోవడం లేదని రైతులు వాపోయారు. వరి సాగు విస్తీర్ణం పెరిగినప్పటికీ ఎరువుల సరఫరా తగినంతగా లేకపోవడం పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.రెండవ డోస్‌లో కనీసం రెండు బ్యాగులు అవసరం అవుతాయి,కానీ ఒక బ్యాగుతో పిచికారీ పూర్తి కావడం లేదు.పంట దిగుబడి తగ్గిపోతుందేమో అన్న భయం మాకు వేస్తోంది,అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో లేకపోవడంతో మార్కెట్‌లో ధరలు పెరిగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించి,అవసరమైన యూరియా ఎరువును సమయానికి అందించాలని రైతులు డిమాండ్ చేశారు.ఈ విషయమై ఫోన్లో ప్రజా జ్యోతి అడుగగ కొరత లేకుండా చేస్తామని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



మోర్తాడ్ సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మోర్తాడ్ మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని అన్నారు. రేపటి భావితరాలకు ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పిఆర్టియు మండల అధ్యక్షులు ప్రగతి కుమార్ కార్యదర్శి రాములు యుటిఎఫ్ అధ్యక్షులు దండు గంగాధర్ కార్యదర్శి బాలరాజు ఎస్సీ ఎస్టీ యూనియన్ అధ్యక్షులు రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి రవీందర్ త పాస్ అధ్యక్షులు రవి ఎస్జిటి యూనియన్ అధ్యక్షులు మధుసూదన్ రావు వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన ఎంపీడీఓ





కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) కమ్మర్ పల్లి మండలం నాగపూర్, ఉప్లూర్,రాజరాజేశ్వర్ నగర్ లో ని గ్రామపంచాయతీలో నర్సరీ, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని, ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్లో, గ్రామంలో సోలారైజేషన్ ప్రతిపాదనలను ఎంపీడీఓ రాజ శ్రీనివాస్ పరిశీలించి నట్లు తెపిపారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి లు సంధ్య, సిబ్బంది ఉన్నారు.

## మినీ జూబ్లీకి బహుమతి



కమ్మర్ పల్లి సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మట్టి గణపతి పెట్టడం వల్ల కమ్మర్ పల్లి హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మినీ జూబ్లీ కాలనీకి అవార్డు రావడం సంతోషకరముని అన్నారు. ఎస్ ఐ అనిల్ రెడ్డీ చేతుల మీదుగా బహుమతి అంది చ్చారు. ఈ కార్యక్రమం లో బద్రి,శేఖర్. రమణయ, నూకల చిన్న మలయ్య పాల్గొన్నారు.

### బాల్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్
## ప్రారంభించిన మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్





ఇందల్వాయి మండలం సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) ఇందల్వాయి ఇందాల్ వై గ్రామంలో జెడ్పిహెచ్ఎస్. బ్యాట్మెంటన్ కోచింగ్ క్యాంపును ప్రారంభించిన.. క్రీడాకారులను పరిచయం చేసుకొని క్యాంపు ప్రారంభించడం జరిగింది అనంతరం నవీన్ గౌడ్ మాట్లాడుతూ రానున్న. రోజుల్లో అనేకమైన క్రీడల్లో పాల్గొని తల్లిదండ్రులకు మంచి పేరు ప్రధానోపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని నవీన్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీనాదం ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్వర్ ఉపాధ్యాయులు గోపి శ్యామ్ రావు సత్యనారాయణ క్రీడాకారులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నారం తాండలో బ్రిడ్జి కోత

– తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్



రాజంపేట సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) ఇటీవలి వర్షాల ప్రభావంతో రాజంపేట మండలంలోని అన్నారం తాండ ప్రాంతంలో కొత్తగా నిర్మించిన బ్రిడ్జి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. వాహనదారులకు ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక తరచూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆర్గొండ%-%అన్నారం తాండ శివారులో రోడ్డు పెద్దఎత్తున దెబ్బతినడంతో రాకపోకలు తీవ్రంగా కష్టసాధ్యమయ్యాయి. ఈ మార్గంలో ప్రయాణించే బైక్‌దారులు క్షణాల్లో స్లిప్ అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు, గ్రామస్థులు కలిసి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి, రోడ్డు మరమ్మతు పనులు అత్యవసరంగా చేపట్టి, శాశ్వత నిర్మాణం చేయాలని అధికారులు, ఎమ్మెల్యే తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం: సీతాలే రమేష్



బాన్సువాడ సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) పోతంగల్ మండల కేంద్రంలో కొంతల నాగయ్య కుటుంబానికి చెందిన పెద్దదిక్కు చనిపోయారు, విషయం తెలుసుకున్న పోతంగల్ గ్రామానికి చెందిన డాక్టర్ సీతాలే రమేష్ నాగయ్య కుటుంబానికి దహన సంస్కారల నిమిత్తం 13వేల 500 రూపాయలు మానవత్వంతో స్నేహితుల సహకారంతో అందజేశారు. ఎవరికి ఏమైతే నాకేంటి అని పట్టించుకోకుండా ఎంతోమంది ఎవరి పనులలో వారు బిజీగా ఉంటారు కానీ.. డాక్టర్ సితాలే రమేష్ ఎవరికైనా ఆపద వచ్చినా సమయములో,రక్తదానం మరియు , వైద్య ఖర్చుల నిమిత్తం ఆయన స్నేహితుల ద్వారా విరాళం అందజేస్తుంటారు. ఆయన గురించి గొప్పగా చెప్పుకోకుండా ఆర్థిక సహాయం చేయడంలో ముందుంటారు, ఈ కార్యక్రమంలో సామాజిక సేవకుడు సితాలే రమేష్, మేకల పీరజి,మేధారి దశరథ్ ,మంగలి విశ్వనాథ్, గంట్ల రాజు, సాయిలు,%ఎ% నాగేషం,వీరయ్య, కొంతల పిరాజీ మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఆర్గొండ పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



రాజంపేట సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) రాజంపేట మండల పరిధిలోని ఆర్గొండ గ్రామ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్పిక్ కస్టమర్ సర్వీస్ లో భాగంగా ఒకటవ తరగతి విద్యార్థి, విద్యార్థినులకు బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పిక్ నిజామాబాదు, కామారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ మేనేజర్ ఏ. ప్రణయ్, జూనియర్ డెవలప్మెంట్ ఆఫీసర్ సునుగురు హరీష్, కామారెడ్డి డీలర్ ఎల్లంకి రాజమౌళి, ఆర్గొండ సొసైటీ సెక్రటరీ సాయిలు పాల్గొన్నారు. అలాగే రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, గ్రామస్తులు శివయ్య, నారాయణ, నర్సింలు, రవి, శ్యామ్, కమలాకర్, గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మన్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు.

## జిల్లాలో 5 రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం

– ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) జిల్లాలో నేటి నుండి 5 రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సమాచారం అందించిందని వాతావరణం శాఖ సూచనల మేరకు ఇప్పటికే జిల్లాలో అధిక వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధిక వర్షపాతం కురిస్తే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించి ముంపునకు గురయ్యే ప్రాంతాలు,అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు, చెరువులు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, తడిచిపోయిన పాత ఇండ్లు, భవనాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని, అదేవిధంగా గ్రామాలు, మండలాలు మరియు మున్సిపాలిటీల వారిగా ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా స్థాయిలో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, చేపలు పట్టుటకు, పశువులు, గొర్రెలను నీటి వనరుల వద్దకు వెళ్ళరాదని ప్రభుత్వ అధికారుల సూచనలను పాటిస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468- 220069కు సమాచారం అందించి జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.

## శివాయిపల్లిలో వైద్య శిబిరం



రాజంపేట సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) రాజంపేట మండలంలోని శివాయిపల్లి గ్రామంలో గురువారం రాజంపేట పీహెచ్‌సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఆమె మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ముందస్తు జాగ్రత్తలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. శిబిరంలో జ్వరాలతో బాధపడుతున్నవారికి రక్తపరీక్షలు చేసి, మలేరియా, డెంగ్యూ, రాపిడ్ టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, సూపర్వైజర్ మహమ్మద్ మంజూర్, గంగామణి, ఏఎన్ఎంలు రజిత, చంద్రకళ, యాదమ్మ, ఆశా అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ పట్టణంలో పలు కాలనీల్లు రోడ్లు అధ్వానం



బాన్సువాడ టౌన్ సెప్టెంబర్ 11 (సాక్ష్యం న్యూస్) గురువారం బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ పట్టణంలో పాత అంగడి బజార్ ఇస్లాంపురా కాలనీ, గౌలిగూడ కుమ్మరిగల్లి, పాత బాన్సువాడ కాలనీ లలో వెళ్లే రోడ్డు వర్షపు నీళు పడగానే రోడ్డు గుంతలు పడి బురద మయంగా మారి కళాశాల విద్యార్థులు,వృద్ధులు, మహిళలు, ద్విచక్ర వాహన దారులకు గుంతలు ప్రమాద కరంగామాన వాహనాలు చెడి పోవడం జరుగుతుంది. కాలనీ వాసులు మున్సిపల్ ప్రాపర్టీ టాక్స్ లు, నల్ల టాక్స్ అన్ని కట్టిన రోడ్డు, డ్రైనేజ్ వేయకపోవడం వలన కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి సీసీ రోడ్డు, డ్రైనేజ్ సరిచేయాలని కోరుతున్నారు.. తక్షణమే స్పందించి మున్సిపాలిటీ అధికారులకు సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మించాలని ఆదేశాలు ఇవ్వాలని కోరుతు సబ్ కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ కార్యాలయము లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమములో కామారెడ్డి జిల్లా మాజి రైతు బంధు సమన్వయ సమితి అద్యక్షులు డాక్టర్ అంజిరెడ్డి , సాయిబాబా ,బోడ రాంచందర్, రమేష్ యాదవ్,ఇషాక్,చాకలి సాయిలు,నాగనాథ్ ఉబేద్, అఫ్జల్, లతీఫ్, మొకీమ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# యూఏఈ తో మ్యాచ్‌లో భారత్ రికార్డులు

2025 ఆసియా కప్‌లో భారత్ శుభారంభం చేసింది. బుధవారం యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ప్రత్యర్థి నిర్దేశించిన 58 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని 4.3 ఓవర్లలోనే ఛేదించి, గ్రాండ్ విక్టరీ కొట్టింది. అభిషేక్ శర్మ (30 పరుగులు, 16 బంతుల్లో), శుభ్‌మన్ గిల్ (20 పరుగులు, 9 బంతుల్లో) తొలి నుంచే దూకుడుగా ఆడి భారత్‌కు భారీ విజయం కట్టబెట్టారు. ఈ క్రమంలోనే మ్యాచ్‌లో పలు రికార్డులు నమోదు అయ్యాయి. మరి ఆ రికార్డులేంటంటే?స్వల్ప ఛేదనలో అభిషేక్ ఇన్నింగ్స్‌ను ఘనంగా ఆరంభించాడు. హైదర్ అలీ వేసిన తొలి ఓవర్ మొదటి బంతినే అభిషేక్ సిక్స్‌గా మలిచాడు. లాంగ్ ఆఫ్ మీదుగా అభిషేక్ సిక్స్ బాది ఛేదనను ఆరంభించాడు.

ఇలా భారత్ తరపున అంతర్జాతీయ టీ20ల్లో ఛేదనలో తొలి బంతినే స్టాండ్స్‌కు తరలించిన మొదటి బ్యాటర్‌గా అభిషేక్ నిలిటాడు. ఇక ఓవరాల్‌గా టీ20ల్లో తొలి బంతిని సిక్స్ బాదిన నాలుగో భారత బ్యాటర్‌గా నిలిచాడు.

అభిషేక్ కంటే ముందు భారత్ నుంచి రోహిత్ శర్మ (2021లో ఇంగ్లాండ్‌పై), యశస్వి జైశ్వాల్ (2024లో జింబాబ్వేపై), సంజు శాంసన్ (2025లో ఇంగ్లాంజ్‌పై ) ఈ ఘనత సాధించారు.తాజా మ్యాచ్‌తో టీమ్‌ఇండియా అరుదైన ఘనత సాధించింది.

ఆసియా కప్ చరిత్రలోనే వరుసగా రెండు మ్యాచ్‌ల్లో వేర్వేరు ప్రత్యర్థులను 60 పరుగులలోపే ఆలౌట్ చేసిన జట్టుగా నిలిచింది. తాజా మ్యాచ్‌లో యూఏఈని 57 పరుగులకే ఆలౌట్ చేసింది. ఇక 2023సీజన్ ఆఖరి (ఫైనల్) మ్యాచ్




లో శ్రీలంకను ఢీ కొట్టిన భారత్ 15.2 ఓవర్లలో 50 పరుగులకే ఆలౌట్ చేసింది. ఇలా ఆసియా కప్ లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ప్రత్యర్థులను 60 పరుగులలోపే ఆలౌట్ చేసిన ఏకైక జట్టుగా టీమ్‌ఇండియా నిలిచింది.58 పరుగుల లక్ష్యాన్ని టీమ్‌ఇండియా కేవలం 4.3 ఓవర్లలోనే ఛేదించింది. అభిషేక్ శర్మ (30 పరుగులు, 16 బంతుల్లో), శుభ్ మన్ గిల్ (20 పరుగులు, 9 బంతుల్లో), సూర్యకుమార్ యాదవ్ (7 పరుగులు, 2 బంతుల్లో) రఫ్పాడించారు. దీంతో టీ20 హిస్టరీలో అత్యధిక వేగంగా టార్గెట్ ను ఛేదించిన జట్టుగా నిలిచింది. ఇదివరకు కూడా ఈ రికార్డు భారత్ పేరిటే ఉంది. 2017లో ఆసీస్‌పై 49 పరుగుల టార్గెట్‌ను 5.3 ఓవర్లలో అందుకుంది.కాగా, భారత్ 58 రన్స్ ఛేదనను 4.3 ఓవర్లలోనే అంటే 27 బంతుల్లోనే ముగించింది. దీంతో 93 బంతులు మిగిలుండగానే విజయం అందుకుంది.

బంతుల పరంగా భారత్‌కు ఇదే అతిపెద్ద విజయం.

ఇందకుముందు 2021 వరల్డ్‌కప్ లో స్కాట్లాండ్‌పై 81 బంతులు ఉండగా విజయం అందుకుంది. ఇక ఓవరాల్‌గా ఇది రెండో అతిపెద్ద విజయం. ఈ లిస్ట్‌లో ఇంగ్లాండ్ 2024లో 101 బంతులు మిగిలి ఉండగా ఒమన్ పై విజయం సాధిచింది.

# యూఏఈపై భారత్ భారీ విజయం

ఆసియా కప్ ను తనదైన స్టైల్లో ఇండియా ప్రారంభించింది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగిన భారత్.. బుధవారం దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో పసికూన, ఆతిథ్య యూఏఈపై 9 వికెట్లతో ఘన విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈ భారత బౌలర్ల ధాటికి బెంబేలెత్తిపోయింది. కేవలం 13.1 ఓవర్లలోనే 57 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అలీషన్ షరాఫు (17 బంతుల్లో 22, 3 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కరర్ గా నిలిచాడు. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ((4/7) బంతితో మాయ చేసి అద్భుతం చేశాడు. అనంతరం ఛేజింగ్ ను కేవలం 4.3 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 60 పరుగులు చేసి కంప్లీట్ చేసిన భారత్, 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (16 బంతుల్లో 30, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ వికెట్ ను జునైద్ సిద్దిఖీ తీశాడు. ఈ ఫలితంలో టోర్నీలో ఇండియా బోణీ కొట్టడంతోపాటు గ్రూప్-ఏలో తొలి విజయాన్ని సాధించింది. తర్వాత మ్యాచ్ లో భాగంగా ఈనెల చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ తో ఆదివారం (14న) తలపడనుంది. చిన్న టార్గెట్ తో బరిలోకి దిగిన భారత్ కు ఓపెనర్లు




అభిషేక్ శర్మ , శుభమాన్ గిల్ (20 నాటౌట్) తుఫాన్ అరంభం అందించారు. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్ గా మలిచిన అభిషేక్ తన ఉద్దేశాన్ని చాటాడు. ఈ మ్యాచ్ ద్వారా పొట్టి ఫార్మాట్ లో ఓపెనర్ గా ప్రమోషన్ పొందిన గిల్ కూడా చెలరేగాడు. వీరిద్దరూ విధ్వంస సృష్టించడంతో యూఏఈ బౌలర్లకు ఏం చేయాలో అర్థం కాలేదు. తొలి ఓవర్లోనే మరో బౌండరీని అభిషేక్ బాదడంలో పది పరుగులు వచ్చాయి. తర్వాత ఓవర్లో గిల్ కూడా ఒక ఫోర్, సిక్సర్ కొట్టి జోరును ప్రదర్శించాడు. అలా వీరిద్దరూ పరుగులు వేట సాగించడంతో పరుగులు చకాచకా వచ్చాయి. మూడో ఓవర్లలో అభిషేక్ మరోసారి ఒక ఫోర్, సిక్సర్ కొట్టడంలో టార్గెట్ కరుగుతూ వచ్చింది. ఆ తర్వాత స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో అభిషేక్ ఔటవడంతో తొలి వికెట్ కు నమోదైన 48 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది... ఆ తర్వాత కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (7 నాటౌట్) తో కలిసి గిల్ మిగతా లాంఛనాన్ని పూర్తి చేశాడు. నిజానికి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈకి శుభారంభమే దక్కింది. కెప్టెన్ కమ్ ఓపెనర్ ముహమ్మద్ వసీమ్ (19) తో కలిసి అలీషన్ తొలి వికెట్ కు 26 పరుగులు జోడించి, మంచి స్టార్ట్ ను అందించాడు. అయితే అలీ షన్ ఔటయ్యాక యూఏఈ కుదుపునకు లోనైంది.

ఓ ఎండ్ లో వసీమ్ నిలబడినా, వచ్చిన ప్లేయర్ల వచ్చినట్లు వెనుదిరిగారు.

ముఖ్యంగా ఒకొనొక దశలో 46/2 తో మంచి స్థితిలో నిలిచిన యూఏఈ ఆ తర్వాత అనూహ్యంగా కుప్పకూలింది. కేవలం 11 పరుగుల తేడాతో మిగతా 8 వికెట్లను చేజార్చుకుంది. ముఖ్యంగా కుల్దీప్ స్పిన్ మంత్రానికి ఆతిథ్య జట్టు వద్ద సమాధానం లేకుండాపోయింది. మరో ఎండ్ లో శివమ్ దూబే కూడా మూడు వికెట్లతో రాణించాడు. స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తికి తలో వికెట్ దక్కింది. ఈ ఫార్మాట్ లో భారత్ పై ఒక ప్రత్యర్థి నమోదు చేసిన అత్యల్ప స్కోరు ఇదే కావడం విశేషం.

## భారత్-పాకిస్తాన్ మ్యాచ్ రద్దు అవుతుందా?

ఆసియా కప్ 2025లో భారత జట్టు అద్భుతమైన ప్రారంభం చేసింది. మొదటి మ్యాచ్‌లో భారత్ యూఏఈని 9 వికెట్ల తేడాతో ఓడించింది. ఇప్పుడు టీమ్ ఇండియా తదుపరి మ్యాచ్ సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో ఆడాల్సి ఉంది. అయితే, అంతకంటే ముందు ఈ మ్యాచ్‌పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. కొంతమంది లా విద్యార్థులు భారత్-పాక్ మ్యాచ్‌ను రద్దు చేయాలని ఈ పిటిషన్ వేశారు. పహల్గామ్ దాడి తర్వాత మ్యాచ్ నిర్వహించడం ప్రజలను, అమరులైన భారత సైనికులను అవమానించడమేనని వాదనలు వినిపించారు.గురువారం నాడు సుప్రీంకోర్టు ఈ వాదనను తోసిపుచ్చింది. నలుగురు లా విద్యార్థులు ఊర్వశి జైన్ నేతృత్వంలో పిటిషన్ దాఖలు చేశారు. ఊర్వశిని జస్టిస్ జె.కె. మహేశ్వరి, విజయ్ బిష్ణోయ్ ముందు ప్రవేశపెట్టగా, మ్యాచ్‌ను ఆపకూడదని సుప్రీంకోర్టు ఆదేశించింది.పిటిషనర్ల తరపు న్యాయవాది ఈ కేసును శుక్రవారానికి వాయిదా వేయాలని కోరారు. మ్యాచ్ ఆదివారం, సెప్టెంబర్ 14న జరగాల్సి ఉంది. అయితే, సుప్రీంకోర్టు ధర్మాసనం “మ్యాచ్‌ను ఆపకూడదు” అని పేర్కొంది. మరోవైపు న్యాయవాది మళ్లీ డిమాండ్ చేస్తూ కనీసం కేసును రిజిస్టర్ చేయాలని కోరగా, సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టంగా తిరస్కరించింది.

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్-పాకిస్తాన్ మ్యాచ్ నిర్వహించడం దేశ గౌరవానికి భంగం కలిగించడమేనని, అమరులైన భారత సైనికులు, ప్రాణాలు కోల్పోయిన వారిని అవమానించడమేనని వాదనలు వినిపించారు. క్రికెట్‌ను దేశ ప్రయోజనాల కంటే ఎక్కువ పరిగణించకూడదని వాదించారు.



## మహిళల వన్డే ప్రపంచకప్ 2025కు అంపైర్లంతా మగువలే!

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి(ఐసీసీ) సంచలన నిర్ణయం తీసుకుంది. తొలిసారి మహిళలతో కూడిన పూర్తి స్థాయి అంపైర్ ప్యానెల్, మ్యాచ్ అఫిషియన్స్ జాబితాను ప్రకటించింది. సెప్టెంబర్ 30 నుంచి భారత్, శ్రీలంక వేదికగా జరిగే ఈ టోర్నీలో షాందర్ ఫ్రిట్జ్, ట్రూడీ ఆండర్సన్, జి.ఎస్. లక్ష్మి, మిచెల్ పెరీరా మ్యాచ్ రిఫరీలుగా వ్యవహరించనున్నారు.ఎంతో అనుభవం కలిగిన క్లైర్ పోలోసాక్, జాక్వెలిన్ విలియమ్స్, స్యూ రెడ్‌ఫెర్న్‌లు 14 మంది సభ్యులతో కూడిన అంపైర్స్ ప్యానెల్‌లో ఉన్నారు. గత రెండు ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్‌లు, 2022లో బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో పూర్తిగా మహిళా అధికారులు బాధ్యతలు చేపట్టినప్పటికి 13 ఏళ్ల మహిళల వన్డే ప్రపంచకప్ చరిత్రలో మాత్రం ఇదే తొలిసారి. ఇది చారిత్రాత్మక నిర్ణయమని ఐసీసీ ఛైర్మన్ జై షా ప్రశంసించాడు. ఈ నిర్ణయం మహిళల క్రికెట్‌ను మరింత ప్రోత్సహిస్తుందని, మరింత మంది మహిళలు ఈ ఆటను కెరీర్‌గా ఎంచుకుంటారని చెప్పారు. ‘మహిళల క్రికెట్ ప్రయాణంలో ఇది ఓ సంచన నిర్ణయం. ఇది మహిళల క్రికెట్ మరింత అభివృద్ధి చెందేలా చేస్తుంది. పూర్తిగా మహిళా మ్యాచ్ అధికారుల ప్యానెల్‌ను ప్రకటించడం ఓ రికార్డ్ మాత్రమే కాదు. క్రికెట్‌లో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ఐసీసీ చేస్తున్న కృషికి ప్రతిబింబం ఇది.’అని జై షా తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనే 8 జట్లు బరిలోకి దిగుతుండగా.. ఆతిథ్య దేశాలైన భారత్, శ్రీలంక మధ్య సెప్టెంబర్ 30న గౌహతి వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ టోర్నీకి తెరలేవనుంది.

అంపైర్లు: లారెన్ ఏజెన్‌బాగ్, కాండస్ లా బోర్డే, కిమ్ కాటన్, సారా దంబనేవానా, షాతిరా జాకిర్ జెసీ, కెర్రిన్ క్లాస్టే, జననీ ఎన్, నిమలి పెరీరా, క్లైర్ పోలోసాక్, వ్రిందా రాఠీ, స్యూ రెడ్‌ఫెర్న్, ఎలోయిస్ షెరిడాన్, గాయత్రి వేణుగోపాలన్, జాక్వెలిన్ విలియమ్స్

## ఇండియా, పాక్ మ్యాచ్ కు అమ్ముడు పోని టికెట్లు

ఏ క్రీడలో అయినా కానీ, ఇండియా, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ అంటే ఆ లెవలే వేరు. ఇక క్రికెట్ విషయానికొస్తే ఈ రెండు జట్ల మధ్య పోరు గురించి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఎదురు చూస్తుంటారు. గత పదేళ్లుగా ఇరు దేశాల మధ్య బైలేటరల్ సిరీస్ లేకపోవడంతో ఐసీసీ లేదా ఏసీసీ నిర్వహించే టోర్నీల్లో మాత్రమే ఇరుజట్లు పాల్గొంటున్నాయి. అయినప్పటికీ, టికెట్లు మాత్రం హాట్ కేకుల్లాగా అమ్ముడు పోతున్నాయి. అయితే ఫర్ ద ఫస్ట్ టైమ్.. దుబాయ్ లో జరుగుతున్న ఆసియా కప్ లో మాత్రం సీన్ రివర్స్ అయినట్లు తెలుస్తోంది. మ్యాచ్ కు ఇంకా నాలుగు రోజుల మాత్రమే సమయం ఉన్నప్పటికీ, ఇప్పటికీ చాలా టికెట్లు అమ్ముడు పోలేదని తెలుస్తోంది. తాజా పరిణామం క్రికెట్ ప్రపంచాన్ని ఉలిక్కి పడేలా చేసింది. అయితే దీనికి గల కారణాలున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అధిక టికెట్ ధరలు, కాంబో ఆఫర్లతోనే దాయాదుల మధ్య పోరుకు అభిమానుల నుంచి స్పందన అంతంతమాత్రం ఉందని తెలుస్తోంది. టికెటింగ్ సైట్లన గమనించినట్లయితే వీఐపీ సూట్ టికెట్ (ఇద్దరికి) ధరలను ఏకంగా రూ.2.5 లక్షలుగా కోట్ చేశారు. అయితే ఈ టికెట్ తోపాటు సౌకర్యవంతమైన సీటింగ్, అన్లిమిటెడ్ ఫుడ్, పార్కింగ్ పాస్, వీఐపీ క్లబ్/ లాంజ్ యాక్సెస్, ప్రైవేట్ ఎంట్రన్స్, సెపరేట్ రెస్ట్ రూమ్ తదితర సౌకర్యాలను కాంబో రూపంలో అందించారు. అయితే టికెట్ రేట్ ను భారీ గా పెట్టడంతో చాలామంది వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. వీఐపీ గ్యాలరీతోపాటు మిగతా కేటగిరీల టికెట్ల ధరలు కూడా భారీగా ఉన్నాయి. ఇక రాయల్ బాక్స్ టికెట్ల ఖరీదు (ఇద్దరికీ) రూ. 2.3 లక్షలు, స్కై బాక్స్ టికెట్ల ధర రూ.1.6 లక్షలుగా నిర్ణయించారు. ఇక ప్లాటినం లెవల్ టికెట్ల ధరలను భారీగా అంటే రూ.75వేలకుపైగా నిర్ణయించారు.




ఇక కనీస ధరను రూ.10 వేలుగా నిర్ణయించడంతో క్రికెట్ ప్రేమికుల కళ్లు తిరుగుతున్నాయి. దీంతోనే ఆ క్రేజీ మ్యాచ్ కు ఆదరణ కాస్త తగ్గిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా దాయాదుల మధ్య పోరును ఎన్ క్యాష్ చేసుకుందామని భావించిన నిర్వాహకులకు తాజా పరిణామం గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లుగా మారిందని విమర్శకులు చురకలు అంటిస్తున్నారు. ఇక ఆసియాకప్ లో భారత్ గ్రాండ్ గా ఎంట్రీ ఇచ్చింది. బుధవారం జరిగిన మ్యాచ్ లో ఆతిథ్య యూఏఈని 57 పరుగులకే పరిమితం చేసి, తమపై లోయెస్ట్ స్కోరు చేసిన చెత్త రికార్డును ఆ జట్టుకు టీమిండియా బహూకరించింది. అలాగే టార్గెట్ ను 4.3 ఓవర్లలో 60/1 తో ఛేజ్ చేసి, సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఏకంగా 93 బంతులు మిగిలి ఉండగానే టీమిండియా ఈ విజయాన్ని సొంతం చేసుకోవడం విశేషం. నాలుగు వికెట్లతో సత్తా చాటిన భారత్ కు చెందిన చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కడం విశేషం.

## ప్రాక్టీస్ సెషన్‌కు సల్మాన్ అలీ అఘా దూరం

ఆసియా కప్ 2025 సీజన్‌లో భాగంగా భారత్‌తో మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ సల్మాన్ అలీ అఘా ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. బుధవారం జరిగిన పాకిస్థాన్ ప్రాక్టీస్ సెషన్‌కు సల్మాన్ అలీ అఘా దూరంగా ఉన్నాడు. అతను మెడ నొప్పితో బాధపడుతున్నట్లు పాకిస్థాన్ మీడియా పేర్కొంది. జట్టుతో కలిసి దుబాయ్‌లోని ఐసీసీ క్రికెట్ అకాడమీకి వచ్చినప్పటికీ.. మెడకు బ్యాండేజ్ వేసుకొని కనిపించాడు. దాంతో అతని ఫిట్‌నెస్‌పై సందేహాలు మొదలయ్యాయి.ప్రాక్టీస్ సెషన్‌కు సల్మాన్ అలీ అఘా దూరంగా ఉన్నాడని, అతని సహచరులు మాత్రం వార్మప్, స్ట్రెచింగ్ డ్రిల్స్‌తో పాటు ఫుట్‌బాల్ ఆడారని పాకిస్థాన్‌కు చెందిన ఓ ఛానెల్ పేర్కొంది. సల్మాన్ అలీ అఘా అసౌకర్యంగా కనిపించాడని, ముందస్తు చర్యల్లో భాగంగానే ప్రాక్టీస్‌కు దూరంగా ఉన్నాడని తెలిపింది. అయితే సల్మాన్ అలీ అఘాకు ఎలాంటి ఫిట్‌నెస్ సమస్యలు లేవని, అతని మెడ నొప్పి చిన్నదేనని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) మీడియా మేనేజర్ వివరణ ఇచ్చారు. ముందస్తు జాగ్రత్తలో భాగంగానే అతను విశ్రాంతి తీసుకున్నాడని, శుక్రవారం



ఒమన్‌తో జరిగే మ్యాచ్‌లో అతను బరిలోకి దిగుతాడని తెలిపాడు. ఆసియా కప్‌లోని అన్ని మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉంటాడని స్పష్టం చేశాడు.ఆసియా కప్ 2025 టోర్నీకి సన్నాహకంగా జరిగిన ట్రై సిరీస్‌లో పాకిస్థాన్ విజేతగా నిలిచింది. ఫైనల్లో అఫ్గాన్‌ను 75 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించి రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఉంది. ఈ సిరీస్‌లో యూఏఈ కూడా ఆడగా.. మహమ్మద్ నవాజ్ హ్యాట్రిక్ వికెట్‌తో సంచలన విజయాన్నందించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 8వ స్థానంలో ఉన్న పాకిస్థాన్.. సెప్టెంబర్ 14న తమ చిరకాల ప్రత్యర్థి భారత్‌తో తలపడనుంది.



# పండంటి బిడ్డకు జన్మను ఇచ్చిన లావణ్య త్రిపాఠి, వరుణ్ తేజ్‌లకు అభినందనలు తెలిపిన అథర్వ మురళి 'టన్నెల్' టీం

మెగా జంట వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి బుధవారం (సెప్టెంబర్ 10) పండంటి బిడ్డకు జన్మను ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మెగా ఫ్యామిలీ, మెగా ఫ్యాన్స్ అంతా కూడా సంతోషంలో మునిగి తేలుతున్నారు. అభిమానులు, శ్రేయోభిలాషుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతుండగా.. ఈక్రమంలో లావణ్య త్రిపాఠి నటించిన 'టన్నెల్' టీం స్పెషల్ విషెస్‌ను అందించింది. తల్లిదండ్రులుగా ప్రమోట్ అయిన వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠిలకు 'టన్నెల్' మేకర్స్ కంగ్రాట్స్ తెలిపారు.
రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అథర్వ మురళి, లావణ్య త్రిపాఠి జంటగా నటించారు. సెప్టెంబర్ 12న విడుదల కావాల్సి ఉండగా.. ప్రస్తుతం ఓ వారం వాయిదా వేశారు. అలా ఈ మూవీని సెప్టెంబర్ 19న గ్రాండ్‌గా థియేటర్లోకి తీసుకు వచ్చేందుకు నిర్మాత సన్నాహాలు చేస్తున్నారు.
'టన్నెల్' ఓ యాక్షన్-థ్రిల్లర్ మూవీ అని టీజర్, ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. అడ్రినల్ రష్ ఇచ్చేలా, ఉత్కంఠ రేకెత్తించేలా సస్పెన్స్, థ్రిల్లింగ్ మూమెంట్స్ ఉన్నాయని తెలుస్తోంది. మరీ ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు అందరినీ సర్‌ప్రైజ్ చేసేలా ఉన్నాయి. క్రైమ్‌లు చేస్తున్న సైకోని పోలీస్ ఆఫీసర్ ఎలా పట్టుకున్నాడు? అనే పాయింట్‌తో 'టన్నెల్' రాబోతోంది.
'టన్నెల్' టీజర్, ట్రైలర్ ఇప్పటికే ప్రేక్షకుల్లో అంచనాల్ని పెంచేశాయి. లచ్చురామ్ ప్రొడక్షన్స్ మీద 'టన్నెల్' మూవీని తెలుగులో రాజు నాయక్ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు.



# కిష్కింధపురి' అందరికీ దద్దరిల్లిపోయే ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది

## గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్
## కిష్కింధపురితో సాయికి బిగ్ హిట్ రావాలని కోరుకుంటున్నాను: డైరెక్టర్ అనిల్ రావిపూడి

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి, బుచ్చిబాబు సాన, నిర్మాత సుస్మిత కొణిదెల ముఖ్య అతిధులు హాజరైన ఈ ప్రీరిలీజ్ వేడుకచాలా గ్రాండ్ గా జరిగింది.



ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇక్కడికి విచ్చేసిన ప్రేక్షకులకు, మీడియాకు, నన్ను, సినిమాను ప్రేమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఈ వేడుకకు అతిథులుగా వచ్చిన అనిల్ రాపూడి గారికి బుచ్చిబాబు గారికి సుస్మిత గారికి ధన్యవాదాలు. వారు మా సినిమాని సపోర్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ తెలుగు ఆడియన్స్ కి ఒక కొత్త ఎక్స్పిరియన్స్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సినిమాని చాలా హార్డ్ వర్క్ చేసి చేసాం. 'కిష్కింధపురి సెప్టెంబర్ 12న మీ ముందుకు వస్తోంది. భయ పెట్టడం కూడా ఒక ఆర్ట్. ఈ సినిమాతో ఆడియన్స్ ని భయపెడతాం. ఆడియన్స్ కు ఒక మంచి విజువల్, సౌండ్ ఎక్స్పిరియన్స్ తో పాటు ఒక మంచి కథ చూశామనే శాటిస్ఫాక్షన్ ఉంటుంది. అద్భుతమైన కథ చేసిన మా డైరెక్టర్ కౌశిక్ గారికి థాంక్యూ సో మచ్. కౌశిక్ ఈ సినిమాతో చాలా మంచివి స్థాయికి వెళ్తారు. చిన్మయి గ్రేట్ విజువల్స్ ఇచ్చారు. చైతన్ భరద్వాజ్ తన మ్యూజిక్ తో బద్దలు కొట్టేశారు. సెప్టెంబర్ 12న థియేటర్ దద్దరిల్లిపోతుంది. ఫస్ట్ ఫ్రేం నుంచి లాస్ట్ ఫ్రేమ్ వరకు ఆడియన్స్ లీనమైపోతారు. ఒక సినిమాకి ఎంతోమంది కష్టం ఉంటుంది. ఎన్నో కలల తోటి చాలా కష్టపడి ఒక సినిమా చేస్తాం. మీ అందరికీ ఒక మంచి ఎక్స్పిరియన్స్ ఇవ్వాలనుకుంటాం. మీరందరూ మా టీమ్ అందర్నీ సపోర్ట్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మా సినిమానే గూస్ బంప్. కిష్కింధపురి మీ అందరికీ దద్దరిల్లిపోయే ఎక్స్పిరియన్స్ ఇస్తుంది. నేను చాలామంది ప్రొడ్యూసర్స్ చూశాను. సాహు గారు చాలా మంచి ప్రొడ్యూసర్. ఇంత మంచి ప్రొడ్యూసర్ ఇండస్ట్రీలో ఉండాలి. మాలాంటి వాళ్ళకి ప్రోత్సాహం ఉంటుంది. పది మంచి సినిమాలు వస్తే ఇండస్ట్రీ బాగుంటుంది. ఆయన నాతొ ఒక కమర్షియల్ సినిమా తీయాలని కోరుకుంటున్నాను. అర్చన గారు చాలా సపోర్ట్ చేశారు. ఈ టీంకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. అనుపమ నేను రాక్షసుడు తో మంచి హిట్ కొట్టాం. అందరూ రాక్షసుడు 2 ఎప్పుడు అని అడిగారు. కానీ దానికి మించిన సినిమా చేసాం. అదే కిస్కిందపురి. ఈ సినిమా చూశాక కిష్కింధపురి 2 ఎప్పుడని అడుగుతారు. అంత కాన్ఫిడెంట్ గా ఉన్నాము. ఈ సినిమాని అందరూ సపోర్ట్ చేసి ఒక మంచి స్థాయిలో నిలబెట్టాలని కోరుకుంటున్నాను. నేను ఇండస్ట్రీకి వచ్చి పదేళ్ల అయింది. చాలా హ్యాపీగా ఉంది. చాలా గర్వంగా ఉంది. కొంచెం వెలితిగా కూడా ఉంది. అది కిష్కింధపురి తీరుతుందని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ అందరి సపోర్ట్ తో అది అవుతుందని గట్టిగా నమ్ముతున్నాను. అందరికీ థాంక్ యూ.

డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఈ సినిమా ప్రమోషన్స్ తో కూడా భయపడుతున్నారు. డైరెక్టర్ కి ఆల్ ది వెరీ బెస్ట్. అనుపమ డిఫరెంట్ జాన్రస్ ట్రై చేస్తున్నారు. సాయి చాలా వెరీ హార్డ్ వర్కింగ్ మెంటాలిటీ ఉన్న హీరో. తను ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న బిగ్ సక్సెస్ ఈ సినిమాతో రావాలని కోరుకుంటున్నాను. నిర్మాత సాహు గారితో నాకు ఎనిమిదేళ్లుగా జర్నీ. ఆయనతో కలిసి భగవంతుకేసరి సినిమా చేశాను. మేము కలిసి చేసిన ఫస్ట్ సినిమానే మా జీవితంలో ఒక మెమొరబుల్ మూవీ అయింది. ఇప్పుడు చిరంజీవి గారితో సినిమా ఆయన నిర్మాణంలోనే చేస్తున్నాను. మా సినిమా రిలీజ్ అయిన సక్సెస్ అయ్యే ముందే కిష్కింధపురి సినిమా హిట్ అయి నాకు మంచి గిఫ్ట్ ఇస్తారని కోరుకుంటున్నాను. నాకు హారర్ సినిమాలు అంటే భయం. కానీ ఈ సినిమా మా నిర్మాత సాహు గారి గురించి చూస్తాను. అందరికీ ఆల్ ది బెస్ట్.

డైరెక్టర్ బుచ్చిబాబు సాన మాట్లాడుతూ... అందరికి నమస్కారం. సాహు గారు ఎప్పుడూ సినిమా గురించే మాట్లాడుతుంటారు. సాయి గారు సినిమా కోసం చాలా కష్టపడతారు. ఈ సినిమా రాక్షసుడు లానే పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను. అనుపమ గారు ఒక సినిమా ఒప్పుకున్నారంటే కచ్చితంగా అందులో కంటెంట్ ఉంటుందని నమ్మకం. డైరెక్టర్ గారు చాలా కాన్ఫిడెంట్ గా మాట్లాడారు. కచ్చితంగా హిట్ అవుతుందనే నమ్మకం ముందే వచ్చేస్తుంది. ఈ సినిమా హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సాహు గారితో ఇది నాకు రెండో సినిమా. వారి ప్రొడక్షన్లో పని చేయడం చాలా ఆనందంగా ఉంటుంది. చాలా మంచి ఫుడ్ పెడతారు. సినిమాని ద బెస్ట్ క్వాలిటీ తో తీస్తారు. డైరెక్టర్ అద్భుతంగా తీశారు. ఈ సినిమాకి ప్రతి ఒక్కరు చాలా హార్ట్ వర్క్ చేశారు. అది మీకు స్క్రీన్ మీద కనిపిస్తుంది. సాయితో ఇది నా సెకండ్ ఫిలిం. మేము కలిసి చేసిన ఫస్ట్ సినిమా రాక్షసుడు చాలా పెద్ద హిట్ అయింది. ఆ సినిమాలో ఒక డిఫరెంట్ సాయి ని చూశారు. ఈ సినిమాలో కూడా అంత డిఫరెంట్ గా ఉంటుంది. రాక్షసుడు లాగే ఇది కూడా మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. తప్పకుండా అందరూ థియేటర్స్ లో సినిమా చూడాలని కోరుకుంటు న్నాను

ప్రొడ్యూసర్ సాహు గారపాటి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సుస్మిత గారికి, బుచ్చిబాబు గారికి, అనిల్ రావు పూడి గారికి థాంక్యూ సో మచ్. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. హారర్ సినిమాలో చాలా వస్తుంటాయి. కానీ ఇందులో హారర్ ఎలిమెంట్స్ తో పాటు ఒక బ్యూటిఫుల్ సోల్ ఉంది. సౌండ్ ఎఫెక్ట్స్ విజువల్ ఎఫెక్ట్స్ అన్ని టెక్నికల్ చాలా పర్ఫెక్ట్ గా ఉంటుంది. సినిమా హాలీవుడ్ మూవీ స్టాండర్డ్ లో ఉంటుంది. సినిమా మీద పూర్తి నమ్మకం ఉంది. అందుకే షోస్ ముందే ప్లాన్ చేస్తున్నాం. మాతో పాటు మిరాయ్ సినిమా కూడా వస్తుంది. తేజ, టీంకి ఆల్ ది బెస్ట్. రెండు సినిమాలు బాగా ఆడాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా చేసిన సాయి గారికి థాంక్యూ సో మచ్. సాయి గారికి అనుపమ గారికి ఇది బెస్ట్ ఫిల్మ్ అవుతుంది. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు.

ప్రొడ్యూసర్ సుస్మిత కొణిదల మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. హారర్ నా ఫేవరెట్ జానర్, ఈ ట్రైలర్ అదిరిపోయింది. డైరెక్టర్ కౌశిక్ అద్భుతమైన విజువల్స్ చూపించారు. టైటిల్ తోనే ఒక సూపర్ నేషనల్ వరల్డ్ కి తీసుకెళ్ళిపోయారు. అనుపమ సాయి ద బెస్ట్ ఇచ్చారు. మ్యూజిక్ అద్భుతంగా ఉంది. ఈ సినిమా చూడడానికి ఎదురు చూస్తున్నాను. సాయి గారికి సాహు గారికి అర్చన గారికి ఆల్ ది వెరీ బెస్ట్. ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. షైన్ స్క్రీన్ నుంచి ఏ సినిమా వచ్చిన ద బెస్ట్ ప్రొడక్షన్ వాల్యూస్ చేస్తారు.

డైరెక్టర్ కౌశిక్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ కథ విన్న వెంటనే నిర్మాత సాహు గారికి చాలా నచ్చింది. సాయి గారికి కూడా ఈ కథ చాలా నచ్చింది. విన్న వెంటనే చేస్తానని చెప్పారు. సాయి గారు సాహు గారు నమ్మడం వల్ల ఈ ప్రాజెక్టు జరిగింది. అనుపమ గారు కూడా చాలా సపోర్ట్ చేశారు. ఈ సినిమా వాళ్ళిద్దరికి ట్రైలర్ మేడ్. ఇద్దరు పెర్ఫార్మన్స్ చితకొట్టేశారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

మ్యూజిక్ డైరెక్టర్ చైతన్ భరద్వాజ్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం సినిమా అనేది టీం వర్క్ ఎంతో మంది స్కిల్స్ కలిస్తేనే ఒక సినిమా బయటకు వస్తుంది ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నిర్మాత సాహు గారు అర్చన గారు ఎంతో కంఫర్టబుల్ చూసుకున్నారు. కిస్కిందపురి మీ అందరికీ నచ్చుతుంది. ప్రతి ఐదు నిమిషాలకి ఒక హై మూమెంట్ ఉంటుంది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికి నచ్చుతుంది. 100% సినిమా రీచ్ అవుతుంది. సినిమా యూనిట్ అందరూ పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

# పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ' నుండి 'ఓమి ట్రాన్స్' విడుదల

**పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కానుకగా 'ఓజీ' చిత్రం నుండి విడుదలైన 'ఓమి' గ్లింప్స్ కు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా 'ఓజీ' చిత్ర బృందం, 'ఓమి ట్రాన్స్' యొక్క పూర్తి వెర్షన్‌ను విడుదల చేసింది. 'ఓజీ', 'ఓమి'ల ముఖాముఖి పోరుని సూచించేలా ఈ గీతముంది. ఓజాస్ గంభీరగా పవన్ కళ్యాణ్, ఓమిగా ఇమ్రాన్ హాష్మి మధ్య భీకర పోరాటం అద్భుతంగా ఉంటుంది.**

ఉరుములు, మెరుపులను తలపించే బీట్స్ తో సంగీత సంచలనం తమన్ ఎస్ స్వరపరిచిన 'ఓమి ట్రాన్స్' ఎంతో శక్తివంతంగా ఉండి, నిజంగానే శ్రోతలను ట్రాన్స్ లోకి తీసుకొని వెళ్తుంది. ఇటీవల విడుదలైన గ్లింప్స్‌కి సంచలన స్పందన రాగా, తాజాగా విడుదలైన ఈ గీతం అగ్నికి ఆజ్యం పోస్తున్నట్టుగా సినిమాపై అంచనాలను, అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపు చేసేలా ఉంది.

'ఓజీ' చిత్రం నుండి ఇప్పటిదాకా విడుదలైన ప్రతి పోస్టర్, ప్రతి గ్లింప్స్ సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించాయి. ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకి పెరిగి పోతున్నాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా 'ఓజీ' కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. సామాన్య ప్రేక్షకులతో పాటు, సినీ పరిశ్రమలోని ప్రముఖులు కూడా ఇక ఈ చిత్రానికి ఎటువంటి ప్రచారం అవసరం లేదని అంటున్నారంటే.. 'ఓజీ'పై ఏ స్థాయి అంచనాలు నెలకొన్నాయో అర్థం చేసుకోవచ్చు. అభిమానుల నుండి వాణిజ్య విశ్లేషకుల వరకు, అందరూ 'ఓజీ' చిత్రాన్ని 2025లో ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారతీయ చిత్రాలలో ఒకటి అని అభివర్ణిస్తున్నారు.

దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమాటిక్ తుఫానుగా రూపొందిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హాష్మి, ప్రియాంక అరుళ్ మోహన్, అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి వంటి అద్భుతమైన తారాగణం ఉన్నారు.

'ఓజీ' సినిమా సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఇప్పుడు 'ఓమి ట్రాన్స్'తో బాక్సాఫీస్ గర్జనకు కౌంట్‌డౌన్ మొదలైంది. త్వరలోనే 'ఓజీ' తుఫాను చూడబోతున్నాం. ఇది నిజమైనది, ఆపలేనిది, ఏకగ్రీవమైనది మరియు అత్యంత భారీది.

# ప్రామిసింగ్ హీరో శివ కందుకూరి హీరోగా హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న సెన్సిబుల్ లవ్‌స్టోరీ 'చాయ్ వాలా' నుంచి తొలి పాట 'సఖిరే..' విడుదల

వైవిధ్యమైన సినిమాలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న యంగ్, ప్రామిసింగ్ యాక్టర్ శివ కందుకూరి హీరోగా 'చాయ్ వాలా' అనే చిత్రాన్ని హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా విజయలక్ష్మి, వెంకట్ ఆర్. పాపుడిప్పు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రమోద్ హర్ష రచన, దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్, టీజర్‌లకు ప్రేక్షకుల నుంచి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో మేకర్స్ గురువారం రోజున తొలి పాటను విడుదల చేశారు. 'సఖిరే..' అంటూ సాగే ఈ మెలోడీ సాంగ్



హృదయాలను హత్తుకుంటోంది. క్యాచీ ట్యూన్‌తో మ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ ఆర్.విహారి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. సురేష్ బనిశెట్టి రాసిన ఈ పాటను కపిల్ కపిలన్ పాడారు. ప్రేయసిపై గుండెలనిండా స్వచ్ఛమైన ప్రేమను నింపుకున్న హీరో తన భావాలను అందంగా ఈ పాట రూపంలో వ్యక్తం చేస్తున్నారు.


హీరో శివ కందుకూరి స్టన్నింగ్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్నారు. హీరోయిన్ తేజు అశ్విని బ్యూటీతో చూపులు తిప్పుకోనీయటం లేదు. ఈ మెలోడీలో రొమాంటిక్ మూమెంట్స్ విజువల్ ట్రీట్‌లా ఉంది. పాట అందరూ పాడుకునేలా ఉంది. కపిల్ కపిలన్ గొంతు నుంచి వచ్చిన ఈ పాట మరింత మాధుర్యంగా అనిపిస్తోంది. ప్రేమించేవాళ్లకు, మ్యూజిక్ లవర్స్‌కు ఈ పాట బాగా కనెక్ట్ అవుతుంది.

ప్రమోద్ హర్ష దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు ప్రశాంత్ ఆర్.విహారి సంగీతాన్ని అందిస్తున్నారు. క్రాంతి వర్ల సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి పవన్ నర్వ ఎడిటర్.

# అగ్ర కథానాయకుడి పాటకు కొరియోగ్రఫీ

## జీవిత కల నెరవేరిందన్న విజయ్

అగ్ర కథానాయకుడు చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ చేయాలని ప్రతి డ్యాన్సర్‌కు ఉంటుంది. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో తనకు ఆ కల నెరవేరిందని పొలాకి విజయ్ అన్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న మూవీలో నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీకి సంబంధించిన ఓ పాటను



చిత్రీకరించే పనిలో టీమ్ ఉంది. ఈ పాటకు కొరియోగ్రఫీ చేసే అవకాశం విజయ్‌కు రావడంతో ఎక్స్ వేదికగా భావోద్వేగ పోస్ట్‌ను పెట్టారు. చిన్నప్పటి కల..ఎవరి డ్యాన్స్ చూసి పెరిగానో.. ఎవరి స్టెప్స్ చూసి డ్యాన్స్ మీద ఇష్టం కలిగిందో.. ఎవరి డ్యాన్స్ చూసి నేను ఇండస్ట్రీకి వెళ్లాలి అని అనుకున్నానో.. ఎవరి డ్యాన్స్ చూసి నాకు ఆయనతో ఒక ఛాన్స్ వస్తుందా? అని ఫీలయ్యానో.. అలాంటి డ్యాన్స్‌కు దేవుడైన వన్ అండ్ ఓన్లీ మెగాస్టార్ చిరంజీవి గారికి నేను కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడం నాకు దేవుడిచ్చిన పెద్ద గిఫ్ట్. 2025 నా జీవితంలో ఒక పెద్ద మలుపు. ఈ రోజు మా బాస్‌తో పనిచేసే అవకాశం రావడానికి కారణం అనిల్ రావిపూడి సర్, సుస్మితగారు, సాహు గారు. మీ సహకారానికి ధన్యవాదాలు. ఇది మర్చిపోలేని బహుమతి. మీకెప్పటికీ రుణపడి ఉంటాను. సమీర్ సర్ సహకారానికి కూడా ధన్యవాదాలు. ప్రతి ఒక్క డ్యాన్సర్ కల బాస్‌తో కలిసి పనిచేయడం. మా అమ్మానాన్నలకు కూడా ఆయనంటే అభిమానం. వారి ఆశీస్సులు ఉండటం వల్ల నేను ఈరోజు ఆయన వరకూ చేరుకున్నానని భావిస్తున్నా. చిరంజీవి సర్ మీ ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను. అని విజయ్ పేర్కొన్నారు. వచ్చే సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రం తన్నీరు చిరంజీవి "నేనెవరు?"

## –నటకిరీటి డా: రాజేంద్ర ప్రసాద్

నేను నటించిన మంచి సినిమాల్లో ఒకటిగా నిలిచిపోయే చిత్రం "నేనెవరు?". దర్శకుడు చిరంజీవి ఈ కథ నాకు చెప్పినప్పుడు లిటరల్ గా షాక్ అయ్యాను. ఇంత గొప్ప కథను కరెక్ట్ గా తెరకెక్కించగలడా అని సందేహపడ్డాను కూడా. కానీ షూటింగ్ కి వెళ్ళాక కానీ... అతను ఎంత జీనియస్ అన్నది అర్థం కాలేదు. నిర్మాతలు కూడా ఎంతో తపన, నిబద్ధత కలిగిన వ్యక్తులు. వాళ్ళకు "నేనెవరు?" చిత్రంతో ఘన విజయం సొంతం కావాలి" అన్నారు!! ఇటీవల కాలంలో చాలా సెలెక్టివ్ గా సినిమాలు చేస్తున్న నటకిరీటి డా: రాజేంద్ర ప్రసాద్ ముఖ్య పాత్ర పోషించిన "నేనెవరు?" చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి



చేసుకుని, దసరా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ఆడియో మరియు టీజర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ మాజీ మేయర్ – మాజీ శాసనసభ్యులు – ప్రముఖ విద్యావేత్త తీగల కృష్ణారెడ్డి, ప్రముఖ దర్శకులు వి.సముద్ర ముఖ్య అతిధులుగా హాజరైన ఈ వేడుకలో రాజేంద్రప్రసాద్ పాల్గొని, ఈ చిత్రంలో నటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసి, దర్శకుడిగా చిరంజీవికి ఉజ్వల భవిష్యత్ ఉందని పేర్కొన్నారు.
"నువ్వేకావాలి, ప్రేమించు" వంటి సూపర్ హిట్ ఫిల్మ్స్ ఫేమ్ సాయికిరణ్, జోగిని శ్యామల ముఖ్యపాత్రల్లో యువ ప్రతిబాశాలి చిరంజీవి తన్నీరు దర్శకత్వంలో సందేశభరిత వినోదాత్మకంగా "నేనెవరు?" చిత్రం జై చిరంజీవ మూవీ మేకర్స్ పతాకంపై సరికొండ మల్లిఖార్జున్ సమర్పణలో అండేకర్ జగదీష్ బాబు – సకినాన భూలక్ష్మి సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రంతో వైజాగ్ సత్యానంద్ శిష్యులు అభిలాష్, సాయిచెర్రి హీరోలుగా పరిచయమవుతున్నారు. దీపిక – సోనాక్ష్మిజబర్దస్త్ రాజమౌళి ఇతర పాత్రలు పోషించారు. రాజేంద్రప్రసాద్ వంటి లెజెండరీ ఆర్టిస్టుతో "నేనెవరు?" చిత్రం రూపొందించే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని దర్శకనిర్మాతలు అన్నారు. దసరా కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఇంత గొప్ప చిత్రంలో పార్ట్ అవ్వడం గర్వంగా ఉందని నటీనటులు, యూనిట్ సభ్యులు అన్నారు!!

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756